RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మల్కాజ్‌గిరి | సంపుటి : 3 | సంచిక : 206 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | ఆదివారం, ఫిబ్రవరి, 8, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 206 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Sunday, February,8, 2026 | PAGES : 8 RS : 4 /-



## శత్రు దేశాలకు వణుకు పుట్టిస్తున్న..

# అగ్ని-3 క్షిపణి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7,: ఒడిశాలోని చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుండిఫిబ్రవరి6,2026న భారతదేశం అగ్ని-3 ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఈ ప్రయోగం అన్ని కార్యాచ రణ, సాంకేతిక పారామితులను చేరుకుంది. ఈ పరీక్షను వ్యూహాత్మక దళాల కమాం డ్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఒడిశాలోని చాందీపూర్‌లోని ఇంటిగ్రేటె డ్ టెస్ట్ రేంజ్ నుండి ఫిబ్రవరి 6, 2026న భారతదేశం అగ్ని-3 ఇంటర్మీడియట్ రేంజ్‌బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఈ ప్రయోగం అన్ని కార్యాచరణ, సాంకేతిక పారామితులను చేరుకుంది. ఈ పరీక్షను వ్యూహాత్మక దళాల కమాండ్ పర్యవేక్షణలో నిర్వహించారు. పరీక్ష సమయంలో అగ్ని-3 ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణి అన్ని సాంకేతిక, కార్యాచరణ పారామితులు విజయవంతమయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.భారతదేశ రక్షణ వ్యవస్థలో అగ్ని క్షిపణి వ్యవస్థ కీలకమైన భాగం.



## మున్సిపల్ ఎన్నికల్లో

# విజయం మాదే

- మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే
- అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ.. వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారా బాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన -ప్రగతి బాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మం డిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అం దిస్తే లక్షలాది ఎకరా లు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు.




## కాంగ్రెస్ రెండున్నరేళ్లలో

# అభివృద్ధి శూన్యం

### గజ్వేల్ ప్రచారంలో మాజీమంత్రి హరీష్ రావు

**సిద్దిపేట,తెలంగాణ దిశ :**రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరుహరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ స ందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శి ంచారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామ ని.. కాంగ్రెస్ చేసిందేమీ లేదని ఆక్షేపించారు.




## మున్సిపల్ ఎన్నికల్లో

# ట్రయాంగిల్ ఫైట్

**కరీంనగర్,తెలంగాణ దిశ :** తెలంగాణ వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరే షన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో రాజకీయం పూర్తిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గా మారిపోయింది. పార్లమెంట్ ఎన్నికల నాటి నుంచి కొనసాగుతున్న జోరును మున్సిపల్ కేంద్రాల్లోనూ ప్రదర్శించి, పట్టణ ఓటర్లపై పట్టు సాధించాలని బీజేపీ వ్యూహరచన చేస్తోంది. మరోవైపు, అధికార యంత్రాంగం అండతో పాటు గ్యారెంటీల అమలును ప్రచార అస్త్రంగా చేసుకుని కాంగ్రెస్ ఇక్కడ జైత్రయాత్ర కొనసాగించాలని చూస్తోంది. దక్షిణ తెలంగాణలో మాత్రం త్రిముఖ పోటీ కనిపిస్తోంది.



## హుస్నాబాద్ అభివృద్ధికి

# పక్కా ప్రణాళిక

### మున్సిపల్ ప్రచారంలో మంత్రి పొన్నం

**సిద్దిపేట,తెలంగాణ దిశ :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. 3, 4, 15, 16 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమా లను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించా లని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ.. తనను ఒకసారి ఎంపీగా ఎన్నుకుని పంపి తే.. తెలంగాణ కోసం గొడవపడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన వ్యక్తిగా ముఖ్యమంత్రి ప్రశంసిస్తున్నారని చెప్పారు. ఈ ఊరు ముఖం తెలియని వ్యక్తి కూడా ఇక్కడకు వచ్చి మాట్లాడుతు న్నారని మండిపడ్డారు.




## హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో

# భారీ అగ్నిప్రమాదం

### దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగాఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది.



## జగిత్యాల కాంగ్రెస్ లో

# ముసలం

**కరీంనగర్,తెలంగాణ దిశ :** జగిత్యాల కాంగ్రెస్‌లో ముదిరిన ముసలం ఇ ప్పుడు తెలంగామ రాజకీయాల్లో హా ట్ టాపిక్‌గా మారింది. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆవేదన, ప్రస్తుత రాజకీ య సమీకరణాలు కాంగ్రెస్ అధిష్టానికి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి.తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి జగిత్యాల ఒకప్పుడు కంచుకోట. ఆ కోటను కాపాడుతూ వస్తున్న సీనియర్ నేత టి. జీవన్ రెడ్డి ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర అసంతృప్తితో ఉ న్నారు. మున్సి పల్ ఎన్నికల వేళ టికెట్ల కేటాయిం పులో జరిగిన పరిణామాలు, బీఆర్ ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ప్రాధాన్యత పెరగడం జీవ న్ రెడ్డిని కన్నీటి పర్యంతం చేశా యి.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచిన సంజయ్ కుమార్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే, సాంకేతి క కారణాల దృష్ట్యా తాను పార్టీ మారలేదని, కేవలం అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని ఆయన పేర్కొంటున్నారు. ఇటీవల స్పీకర్ కూడా ఆయనపై అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడంతో సంజ య్ కుమార్ తన పట్టును మరింత పెంచుకున్నారు.మరోవైపు, కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన తమను కాదని, నిన్నగాక మొన్న వచ్చిన వారికి ప్రాధాన్యత ఇ వ్వడంపై జీవన్ రెడ్డి వర్గం భగ్గుమం టోంది. మున్సిపల్ టికెట్ల పంపిణీలో సంజయ్ వర్గానికి 30 సీట్లు, జీవన్ రెడ్డి వర్గానికి కేవలం 20 సీట్లు కేటాయించడమే ఈ మంటలకు ఆజ్యం పోసింది.



## పవన్ కు ఫుల్

# పవర్స్..!

**చెన్నై,ఫిబ్రవరి 7:** పవన్ కళ్యాణ్ కు బిజెపి పెద్ద బాధ్యత అప్పజెప్పినట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిశారు. కీలక చర్చలు జరిపారు. అమిత్ షా కేవలం మంత్రి మాత్రమే కాదు. బిజెపి రాజకీయ వ్యూహకర్త. ఆపై బిజెపిలో ఆయన పాత్ర కీలకం. అయితే పవన్ ఢిల్లీ పర్యటనలకు ఎప్పుడూ దూరంగా ఉంటారు. అటువంటి పవన్ కళ్యాణ్ ను ఢిల్లీకి పిలిపించుకుని మరి కీలక బాధ్యతలు అప్పగించినట్లు ప్రచారం నడుస్తోంది. మరోవైపు రెండు నెలల్లో తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల్లో అక్కడ ఓటు శాతాన్ని పెంచుకుంది బిజెపి. సీట్ల పరంగా ఒక్క స్థానం రాకున్నా ఓట్లు మాత్రం గణనీయంగా పెరిగాయి. అందుకే ఈసారి అక్కడ పట్టు బిగించాలని బిజెపి చూస్తోంది. ఇప్పటికే పలని స్వామి నేతృత్వంలోని డీఎంకే ఎన్డీఏ లోకి వచ్చింది. దినకరన్ పార్టీ సైతం పొత్తుకు ముందుకు వచ్చింది. అయితే అనూహ్యంగా తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే 12 శాతం వరకు ఓట్లు సొంతం చేసుకుంటుందని సర్వేల్లో తేలుతోంది. అదంతా డిఎంకె కూటమి వ్యతిరేక ఓటు. అయితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండాలంటే విజయ్ ను ఎన్డీఏలోకి తేవాలని బిజెపి పెద్దలు భావించారు.

# ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలో రూ. 14 కోట్ల అభివృద్ధి పనులు

## - కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఏఎస్ రావునగర్, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ):**ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి తప్పకుండా చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. శనివారం డివిజన్‌లో సుమారు రూ.14 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాల లోటును తొలగించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, శ్మశానవాటికల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగావివిధ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం, దెబ్బతిన్న బీటీ రోడ్ల మరమ్మతులు, రీ కార్పెటింగ్, అణుపురం కాలనీ, భవానీ నగర్, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లోరోడ్డు అభివృద్ధి చేపట్టనున్నారు. అలాగే భవానీ నగర్ రోడ్ నుంచి ఈటిడిసి వరకు ఆర్వోసీ బాక్స్ డ్రెయిన్ నిర్మాణం, శాంతివనం శ్మశానవాటిక అభివృద్ధి పనులు నిర్వహించనున్నారు. మహేశ్ నగర్ గ్రౌండ్, విరాట్ నగర్ పార్కుల్లో వాకింగ్ ట్రాక్‌లు, చైన్ లింక్ ఫెన్సింగ్, ఇతర పార్క్ సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. నార్త్ కమల నగర్ లో కంపౌండ్ వాల్ మరమ్మతులు, ఓపెన్ జిమ్, బతుకమ్మ మడుగు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ అభివృద్ధి పనుల ద్వారా ఏఎస్ రావు నగర్ డివిజన్‌లో మౌలిక



సదుపాయాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్లోని అన్ని కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు తెలిపారు. ప్రజలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆనంద్ నగర్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ఉప్పల్, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ)** :ఉప్పల్ నియోజకవర్గం చిలుకానగర్ డివిజన్ లోని ఆనంద్ నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ప్రక్రియ కాలనీ పెద్దలు రఘుపతి గౌడ్, జగన్ మోహన్ రెడ్డి, బాల భాస్కర్, బిక్షపతి సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వంగాల వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుదుగు భాస్కర్ రెడ్డి, కోశాధికారిగా పేరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అయిలి మధు గౌడ్, కోల సతీష్ కుమార్ గౌడ్ లను ఎన్నుకున్నారు.

అంతే కాకుండా కమిటీలో సంయుక్త కార్యదర్శి ఆర్గనైజింగ్ కార్యదర్శి, సలహా కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వంగాల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు. కమిటీ సభ్యులతో చర్చించి ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో అందరం సహకరిస్తామని, కలిసి కట్టుగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై ఎన్ హెచ్ఆర్ సీ సీరియస్

## - నాలుగు వారాల్లో చర్యల నివేదిక ఇవ్వాలని ఆదేశం






**హైదరాబాద్, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ):**జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ వల్ల ఏర్పడుతున్న తీవ్ర కాలుష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్ సీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశానికి సంబంధించి కేసులో అదనపు సమాచారం కోరుతూ ఎన్ హెచ్ఆర్ సీ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. శ్రీకంఠే ఉమేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా విష వాయువులు, దుర్వాసన, భూగర్భ జల కాలుష్యం ఏర్పడుతోందని, దీని వల్ల స్థానిక నివాసితులు, ముఖ్యంగా పాఠశాల పిల్లల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని కమిషన్ గుర్తించింది. అవసరమైన అనుమతులు లేకుండానే డంపింగ్ యార్డు కార్యకలాపాలు సాగుతున్నాయని, దీనివల్ల తీవ్రమైన శబ్ద కాలుష్యం, పర్యావరణ నష్టం జరుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టిఎస్ పీసిబి), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి), కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ)లకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి ప్రభావవంతమైన చర్యలు తీసుకోలేదని ఎన్ హెచ్ఆర్ సీ గమనించింది.

2025 నవంబర్ 11న టిఎస్ పీసిబి చైర్మన్, తెలంగాణ ప్రభుత్వం, జిహెచ్ఎంసి కమిషనర్‌ల నుంచి చర్యల నివేదిక కోరినప్పటికీ, ఇప్పటి వరకు స్పందన రాకపోవడంపై కమిషన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు నాలుగు వారాలలోపు పూర్తి చర్యల నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఆదేశాలను పాటించకపోతే మానవ హక్కుల పరిరక్షణ చట్టం--1993 (పిహెచ్ఆర్ యాక్ట్) సెక్షన్ 13 ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎన్ హెచ్ఆర్ సీ హెచ్చరించింది. కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు 17 మార్చి 2026లోపు అదనపు, పూర్తి నివేదికను సమర్పించాలని కమిషన్ ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని కమ్యూనికేషన్లు హెచ్ఆర్ఎంసీ నెట్ పోర్టల్ ద్వారానే పంపాలని, ఇమెయిల్ ద్వారా పంపిన నివేదికలు స్వీకరించబడవని ఎన్ హెచ్ఆర్ సీ స్పష్టం చేసింది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ఎన్ హెచ్ఆర్ సీ జోక్యం చేసుకోవడం వల్ల బాధిత ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి.

# పగటి వేషాలు వేసే మాజీ మంత్రి మల్లారెడ్డిని నమ్మవద్దు

## - పొన్నాలలో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ లో మల్లారెడ్డిపై వజ్రేష్ యాదవ్ విమర్శలు





**మేడ్చల్, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ)** :మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పొన్నాల గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి మల్లారెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలు దగ్గరపడగానే మాత్రమే ప్రజల మధ్యకు వచ్చి పగటి వేషాలు వేస్తున్నారని ఆరోపించారు. మేడ్చల్ ప్రజలు ఇకపై ఇలాంటి నాయకుల మాటలను నమ్మరని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడు మున్సిపాలిటీలను ఖచ్చితంగా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్ రుద్దీన్, మేడ్చల్ జిల్లా ఆర్టీవో సభ్యులు మెంబెర్ జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బొమ్మకు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సీపీ అవినాష్ మహంతి

**కీసరగుట్ట, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ)** :ప్రసిద్ధ కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను మల్కాజిగిరి కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్రహ్మోత్సవాలు, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ భారీగా భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, జన సమూహ నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలు, సీసీ టీవీ నిఘా తదితర భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక బృందాలను అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆలయ చైర్మన్



తటాకం వెంకటేష్ శర్మతో పాటు పోలీసు అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులకు శాంతియుత వాతావరణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు.

# మూడు చింతలపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్





**మేడ్చల్, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ)** :మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శనివారం అనంతరం లక్ష్మాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ అజెండా అని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసే రాజకీయాలకు రోజులు చెల్లిపోయాయని, ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కడతారని అన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, ప్రతి వార్డులోనూ కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని వజ్రేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలి

## - మంత్రితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ)** :గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు,19 వ వార్డు, 14, 15 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ లో రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి అజారుద్దీన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అసదుబాయ్, ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# భవానీనగర్ వ్యాక్సిన్ సెంటర్ సందర్శన

## - చిన్నారులకు చుక్కలు వేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్పొరేటర్ శిరీష రెడ్డి





**ఏఎస్ రావునగర్, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ):**ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని భవానీనగర్‌లో ప్రతి వారం నిర్వహిస్తున్న వ్యాక్సిన్ సెంటర్‌ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శనివారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ సెంటర్‌లో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ సజావుగా సాగుతోందా, అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా అనే అంశాలను పరిశీలించారు. ప్రజలకు నిరంతరంగా నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. అదే విధంగా వ్యాక్సిన్ వేసుకునేందుకు వచ్చిన స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజారోగ్యం పరిరక్షణే ప్రభుత్వ ప్రథమలక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ మాజీ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ఐసీసీ అండర్--19 క్రికెట్ వరల్డ్ కప్ విజేత ఆరోన్ జార్జ్‌కు అభినందనలు

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ):**భారతదేశానికి ప్రతిష్టాత్మకమైన ఐసీసీ అండర్--19 క్రికెట్ వరల్డ్ కప్ విజయం అందించడంలో కీలక పాత్ర పోషించిన మల్లాపూర్ వాసి ఆరోన్ జార్జ్ దేశానికి గర్వకారణంగా నిలిచారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోన్ జార్జ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అండర్--19 ప్రపంచకప్‌లో ఆరోన్ జార్జ్ ప్రదర్శించిన ప్రతిభ, క్రీడాస్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

కఠినమైన పోటీల్లో ధైర్యంగా రాణిస్తూ భారత జట్టును విజయం దిశగా నడిపిన తీరు అభినందనీయమని కొనియాడారు. , ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ ప్రాంతానికి ఆరోన్ జార్జ్ తీసుకొచ్చిన కీర్తి అపూర్వమని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి భారత క్రికెట్‌కు మరిన్ని



విజయాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ ఘన విజయం రాష్ట్ర యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

# సంపాదకీయం

## మనువాదం, మగవాదం, మార్కెట్ తత్వం

ఈ మధ్యన ఒక సీనియర్ నటుడు మహిళల వస్త్రాల గురించి, శరీరాల గురించి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. తన మాటలపై స్త్రీ స్వాతంత్ర్యవాదులు దాడి చేసినా చేయొచ్చనీ ఆయన ముందే సెటైరు వేశారు. ఆ తర్వాత తను వాడిన రెండు పదాలకు మాత్రం క్షమాపణ చెబుతున్నాననీ, అయితే తన ఉద్దేశం మొత్తం భావం సరైనవేననీ ఇంకా సమర్థించుకున్నారు. అంతేగాక తనపై విమర్శ చేసిన నటీమణి పేరు తీసి మరిన్ని సవాళ్లు విసిరారు. ఆయన ప్రస్తావించిన ఉదాహరణలతో ముడిపడి వున్న మహిళలు ముఖ్యంగా నటీమణులు గట్టిగానే సమాధానమిస్తున్నారు. ఇవన్నీ సంచలనం కోసం కూడా చేస్తుంటారనే వాదనా వుంది. అయితే సరిగ్గా ఈ సమయంలోనే మరికొన్ని పరిణామాలు కూడా దుమారం రేపడం గమనించవచ్చు. ఉత్తర ప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో 2017లో 13 ఏళ్ల మైనర్ బాలికపై ఘోర అత్యాచారానికి పాల్పడటమే గాక ప్రశ్నించిన ఆమె కుటుంబంపైనా హత్యాకాండకు దిగిన బిజెపి మాజీ ఎంఎల్ఎ కులదీప్ సెంగార్‌పై శిక్షను నిలిపేసి బెయిల్‌పై విడుదల చేశారు. రాజస్థాన్‌లో జాట్ కులస్తులలో ఒక శాఖకు చెందిన వివాహిత మహిళలు మొబైల్ ఫోన్ వినియోగించరాదనీ, చదువుకునే అమ్మాయిలు కూడా చదువులు, పరీక్షలకు మాత్రమే దాన్ని వాడుకోవాలనీ ఒక కులపంచాయితీ హుకుం జారీ చేసింది. అసభ్యతల పరంపర: ఇవి గత రెండు మూడు రోజుల సంగతులు మాత్రమే. కాస్త వెనక్కు వెళితే కొద్ది రోజుల కిందట బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఉద్యోగ నియామకం కోసం వచ్చిన యువతి బురఖా లాగారు. ఈ వయసులో మీరు ఇలాంటి బట్టలు వేసుకోవడం సరైందా అని నటిని ప్రశ్నించిన మరో సీనియర్ పాత్రికేయుడు తర్వాత క్షమాపణలు చెప్పారు. ఓ ప్రముఖ బహు భాషా నాయికకూ రాజకీయ నేతకూ సంబంధించి అసభ్య ఆరోపణ చేసిన ఒక రాష్ట్ర మంత్రిణి బాగా ఆలస్యంగా క్షమాపణ చెప్పి బయటపడ్డారు. ఇంకా కొంచెం వెనక్కు వెళితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మాయి పుట్టాలని ఎవరూ కోరుకోరని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వాలంటీర్ల కారణంగా కుటుంబాల్లో మహిళలు అదృశ్యం అవుతున్నారని అప్పట్లో ఆరోపించారు. సినిమా హీరోలు, నటులు వేడుకల్లో ఉపయోగించిన అవాకులు చవాకులు సరేసరి. అమరావతి వేశ్యల రాజధానిగా మారిందని అలాంటి లెక్కలనే ఉటంకిస్తూ ఒక పాత్రికేయుడు కల్లోల కారకులయ్యారు. ఒక మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషుడు బికినీలు వేసుకోవద్దని ప్రకటించారు. శాసనసభల్లోనే పెద్ద నేతల భార్యల గురించి వెకిలిగా మాట్లాడిన మంత్రులున్నారు. ఇప్పటికీ భార్యలను, కుటుంబ సభ్యులనూ అనవసరంగా చర్చలోకి తెచ్చే ధోరణులు సాగుతూనే వున్నాయి. కీలక పదవుల్లో వున్న మహిళలనూ అగ్రతారలనూ కూడా అవమానకరంగా మాట్లాడిన ఉదంతాలున్నాయి. ఈ వ్యాఖ్యలు చేసిన వారి నేపథ్యాలూ, ముగింపులూ అన్నీ ఒకే తరహాకు చెందినవి కావనేది నిజమే. ఇలాంటి వివాదాలు జరిగినప్పుడల్లా వ్యక్తులు, సంస్థలు వారివారి రాజకీయాలనూ అభిమాన దురభిమానాలను బట్టి స్పందించడం, వ్యాఖ్యానించడం జరిగిపోతుం టుంది. కానీ వీటి వెనక వున్న ఘోరమైన కుసంస్కారం, మహిళా వివక్ష మరుగు పడిపోతుంటాయి. స్త్రీల శరీరాలతో సహా వారి జీవితాల పైన, నైతికతపైన, అసలు వారి పుట్టుకల పైన వారి పిల్లల పుట్టుకల పైనా ఇష్టానుసారం మాట్లాడ్డం, బాధితులైన వారినే నిందితులుగా కారకులుగా చూపించడం వీటిలో ఉమ్మడి లక్షణం. ప్రభుత్వాధినేతల మౌనం: తాజాగా ఈ నటుడు కూడా తను మాట్లాడిన దాంట్లో కేవలం రెండు పదాలు మాత్రమే పొరబాటనీ మొత్తం భావం మంచిదేననీ ఆయన ఇంకా వాదిస్తున్నారు. నిధి అగర్వాల్ అనే నటి ఒక సినిమా వేడుకకు వెళ్లిన సమయంలో ఒక మూక ఆమె పట్ల అనుచితంగా వ్యవహరించి ఇబ్బంది పెట్టిన కారణంగానే అలా హితబోధ చేశానంటున్నారు (నిధి అగర్వాల్ ఇటీవలనే పవన్ కల్యాణ్ సినిమా 'హరిహర వీరమల్లు'లో నాయికగా నటించారు. ఆమె సినిమాను బాగా ప్రమోట్ చేశారని, ఆమెను చూసి సిగ్గుపడి తనూ ప్రమోషన్‌కు వచ్చానని ఆయన అప్పట్లో చెప్పుకున్నారు. ఇప్పుడు ఆమె పాల్గొన్న వేడుక కూడా గ్లోబల్ స్థాయి కలెక్షన్లు తెచ్చుకున్న ఒక హీరోకు సంబంధించింది.). అయితే 'బాధితులనే నిందితులను చేయడం' అన్న వాక్యంతో ఆమె ఆయనపై స్పందించారు. వస్త్రాలతో నిమిత్తం లేకుండానే అబ్బాయిలతో సహా చిన్నపిల్లలపై అత్యాచారాలు, జంతువులపై హింస ఎందుకు జరుగుతున్నాయని నిలదీశారు. ఇక సవాళ్లకు గురైన నటి అనసూయా భరద్వాజ్‌తో సహా పరిశ్రమలో క్రియాశీలంగా వున్న అనేకమంది దీటైన సమాధానాలు ఇచ్చారు. పైగా ఆయన అరకొర క్షమాపణను అర్జంటుగా ఆమోదించవలసిన అవసరమేమిటని తెలుగు నటీనటుల సంఘమైన 'మా'ను ప్రశ్నించారు. గతంలో నిధిని మెచ్చుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్న కూడా వచ్చింది. మహిళా సంఘాలు శివాజీ మాటలను ఖండించడం తప్ప పాలక కూటమి నుంచి ఎవరూ దీనిపై ఎందుకు మాట్లాడటం లేదు? అలాగే ఇప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రధాన ప్రతిపక్ష నాయకులు తమవారి అసభ్య వ్యాఖ్యల తరుణంలో ఎందుకు మాట్లాడలేదు? మహిళలపై కరుడుగట్టిన ద్వంద్వనీతి, మగవాదం, మనువాదం తప్ప ఇందుకు మరో కారణం లేదు. ఇలాంటి విషయాలపై చర్చ అనవసరమనే వాదన కూడా చాలా తప్పు, అనేక ఖండనలు, నిరసనల తర్వాతనే పరిస్థితి ఇలా వుంది. ఇవీ లేకపోతే మనువాదులు మరెంత దారుణంగా వ్యవహరించేవారో ఊహించడం అసాధ్యం. దొందూ దొందే: మనువాదం, మార్కెట్ వాదం, మగవాదం మహిళలను ఒకేలా చూస్తాయి. కానీ ఒకదాన్ని ఒకదానికి పోటీ నిలిపి మాట్లాడుతూ గందరగోళ పరుస్తుంటాయి. మరీ ఇలా, మరీ అలా అనే మాటలు ప్రయోగిస్తుంటాయి. ఉదాహరణకు వస్త్ర ధారణనే తీసుకుంటే నీతులన్నీ మహిళలకే ఎందుకు చెప్పడం? దేశ ప్రధాన మంత్రి నగసాధువుకు సాష్టాంగపడినప్పుడు, మహిళలను కూడా సమాజం మోకరిల్లజేసినపడు వీరికి సభ్యత గుర్తుకు రాదే? కుంభమేళాలో నగసాధువులు ప్రదర్శనలే చేసినప్పుడు నోరెత్తరే? ఇవన్నీ మాట్లాడేవారే సినిమాలు తీసినప్పుడు వారిని ఎలా చూపిస్తుంటారు? కనుక రెండు చోట్లా బలవుతున్నది మహిళలే. సామాజిక సమస్యగా చూడవలసిన ఈ అంశాన్ని కేవలం రాజకీయ కళ్లద్దాలతో చూడటం కూడా తప్పే. ఈ మధ్య కేరళలో ఎంఎల్ఎ ఒకరు తప్పుగా మాట్లాడితే ఆ ప్రభుత్వం వెంటనే కేసు పెట్టింది తప్ప వదిలేయలేదని గమనించాలి. నాలుగు రకాలుగా మహిళల విషయంలో తప్పుడు మాటలు వస్తుంటాయి. మొదటిది–వారి వస్త్రాల వల్లనే లేక వారు బయటికి రావడం వల్లనే తప్పుగా ప్రవర్తిస్తున్నారని చెప్పడం. ప్రొవోక్ చేసే అంటే రెచ్చగొట్టే బట్టలు వేసుకోవద్దనే మాట ఇందులో సర్వసాధారణం. ఒకరి వస్త్రధారణను బట్టి మరొకరు రెచ్చిపోవడం ఏమిటనే ప్రశ్నకు వీరు జవాబివ్వరు. ఆ మాటకొస్తే నిక్కర్లు వేసుకుని లేదా అంతకంటే తక్కువ పీలికతో యాడ్స్ చేసే కొందరు హీరోల మాటేంటి? రెండవది–స్త్రీలకు ఎవరైనా నీతులు చెప్పే హక్కు వుందని భావించడం.

# మహిళలపై దాడులు, దౌర్జన్యాలు సహించం

### మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి - మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ):** మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులు, దౌర్జన్యాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఘాటుగా హెచ్చరించారు. మహిళల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అని ఆమె స్పష్టం చేశారు. శనివారం మేడ్చల్ జిల్లాలోని అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు మున్సిపల్ వార్డుల్లో మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సునీతారావు మహిళలతో నేరుగా మాట్లాడి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సునీతారావు మాట్లాడుతూ ఇన్నాళ్లుగా అధికారంలో ఉన్న పార్టీల నిర్లక్ష్య పాలన వల్ల మహిళలు రక్షణ లేని పరిస్థితిలో బతుకుతున్నారని మండి పడ్డారు. తిరిగి అదే పార్టీ నేతలు మళ్లీ మహిళలపై దాడులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహిళలపై దాడులు జరిగినప్పుడు బాధితుల పక్కన నిలబడే కాంగ్రెస్ పార్టీ మహిళలపైనే దాడులు చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. మహిళలపై దాడులకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆమె హెచ్చరించారు. మహిళలకు న్యాయం జరిగే వరకు మహిళా కాంగ్రెస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాల బలోపేతం, వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉపాధి అవకాశాలు, పని చేసే మహిళలకు రక్షణ కల్పించే విధానాలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమయ్యాయని చెప్పారు. మహిళల అభివృద్ధి లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆమె అన్నారు. అలాగే మహిళలపై వేధింపులు, గృహహింస, లైంగిక దాడుల నివారణకు షీ టీమ్స్ బలోపేతం, మహిళా పోలీస్ స్టేషన్లు, హెల్ప్‌లైన్లు మరింత సమర్థంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల సమస్యలను కేవలం హామీలకే పరిమితం చేయకుండా అమలుకు కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి మాట్లాడుతూ మహిళల హక్కులను కాల రాస్తున్న శక్తులకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే తమ భద్రత, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలు మహిళల భవిష్యత్తుకు కీలకమని, మహిళల పక్షపాత పాలన కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆమె పిలుపు నిచ్చారు. మహిళలు ఐక్యంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జీహెచ్ఎంసీ సైనిక్ పురి పార్కు వాకర్లపై సూపర్ వైజర్ దురుసు ప్రవర్తన

## - సీనియర్ సిటిజన్లకు అవమానం



**కాప్రా, ఫిబ్రవరి 07, (తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ పరిధిలోని సైనిక్ పురి జిహెచ్ఎంసి పార్కు సూపర్ వైజర్ అజయ్ సీనియర్ సిటిజన్ల, పార్కు వాకర్లతో దురుసుగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపుతుంది. పార్కులో సదుపాయాలు కల్పించాలని మై జిహెచ్ఎంసి యాప్ ద్వారా ఫిర్యాదు చేసినందుకు ఉదయం 6. 30 గంటలకు ఫోన్ చేసి అరుస్తూ మాట్లాడడం అత్యంత అనుచితమని వాకర్లు అవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులు చేయవద్దని, నడిచి వెళ్ళిపోవాలంటూ బెదిరింపుల ధోరణి ప్రదర్శించారని తెలిపారు. అంతేకాకుండా, జీహెచ్ఎంసీ సిబ్బంది యూనిఫారమ్‌లు, ఐడీ కార్డులు లేకుండా పనిచేస్తూ ప్రశ్నించిన వాకర్లను వీడియోలు తీస్తూ భయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్కులో ఓపెన్ జిమ్ పరికరాలు పాడవడం, వాకింగ్ ట్రాక్ దెబ్బతినడం వల్ల గాయాలు కావడం, టాయిలెట్ పనులు నిలిచిపోవడం వంటి సమస్యలు నెలలుగా పరిష్కారం నోచుకోవడం లేదని వాకర్లు స్పష్టం చేశారు. కొన్నిసార్లు తమ స్వంత డబ్బులతోనే మరమ్మతులు చేయించుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదే విధంగా పార్కు వాకర్ల గౌరవం కాపాడాలని సీనియర్ సిటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

# పాపం.. ప్రవీణ్ ప్రకాష్..!

**అమరావతి,తెలంగాణ దిశ :** ఏపీ కేడర్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న తర్వాత, తిరిగి సర్వీసులోకి రావాలని కోరుకుంటూ చేస్తున్న ప్రయత్నాలు ఇప్పుడు రాజకీయ, అధికార వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఒకప్పుడు చక్రం తిప్పిన ఈ అధికారి, ఇప్పుడు తన నిర్ణయంపై పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ మీడియా ముందు వాపోవడానికి కారణం పోస్టింగ్ కోసమేనని అంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అత్యంత శక్తివంతమైన అధికారిగా వెలుగొందిన ప్రవీణ్ ప్రకాష్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నారు. తన లేఖను సచివాలయం పోస్ట్ బాక్స్‌లో వేసి వెళ్ళిపోవడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆరేళ్ల సర్వీసు ఉండగానే తీసుకున్న ఈ నిర్ణయం తప్పని ఆయనకు ఏడాదిన్నర తిరగకముందే అర్థమైనట్లు కనిపిస్తోంది. ఇటీవల ఆయన వివిధ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తూ, తాను చేసిన తప్పులను ఒప్పుకోవడం, క్షమాపణలు కోరడం చూస్తుంటే.. ఆయనకు మళ్లీ ఐఏఎస్ హోదా కావాలనే ఆరాటం స్పష్టంగా కనిపిస్తోంది.నిబంధనల ప్రకారం, ఒక ఐఏఎస్ అధికారి సమర్పించిన విఆర్ఎస్ దరఖాస్తును ప్రభుత్వం ఆమోదించి, సదరు అధికారి రిలీవ్ అయిన తర్వాత దానిని వెనక్కి తీసుకోవడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ. సాధారణంగా విఆర్ఎస్ అమల్లోకి రాకముందే దానిని ఉపసంహరించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఒకసారి ప్రభుత్వం రాజీనామాను లేదా విఆర్ఎస్‌ను ఆమోదించిన తర్వాత, దానిని రద్దు చేసి తిరిగి సర్వీసులోకి తీసుకోవడం అనేది అరుదుగా, అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే జరుగుతుంది. దీనికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ అనుమతితో పాటు రాష్ట్ర ప్రభుత్వ బలమైన సిఫార్సు అవసరం.ప్రవీణ్ ప్రకాష్ సర్వీసులో ఉన్నప్పుడు తన తోటి ఐఏఎస్ అధికారులతో ప్రవర్తించిన తీరు ఇప్పుడు ఆయనకు పెద్ద శాపంగా మారింది. గత ప్రభుత్వంలో ఆయన అతి వల్ల ఇబ్బందులు పడ్డ అధికారులు, అవమానాలకు గురైన వారు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పోస్టుల్లో ఉన్నారు. ప్రవీణ్ ప్రకాష్ వల్ల ఇబ్బందులకు గురైన సహచర అధికారులు, ఆయనను మళ్లీ వ్యవస్థలోకి రానివ్వడానికి ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. ఒక అధికారిపై ఇతర అధికారులందరిలోనూ ఇంత వ్యతిరేకత ఉండటం ఆయన పునరాగమనానికి ప్రధాన అడ్డంకిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధారణంగా అధికారుల పట్ల కక్షసాధింపు ధోరణితో ఉండరు. గతంలో చంద్రబాబుకు ప్రవీణ్ ప్రకాష్ సన్నిహితంగా పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే, గత ఐదేళ్లలో ఆయన వ్యవహరించిన తీరు, వ్యవస్థలను ప్రభావితం చేసిన విధానం చంద్రబాబుకు కూడా తెలుసు. ఇప్పుడు ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఆయనను మళ్లీ చేరదీస్తే అది ఇతర అధికారులకు తప్పుడు సంకేతాలు పంపుతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతానికి ప్రవీణ్ ప్రకాష్ చేస్తున్న ప్రయత్నాలు అరణ్య రోదనగానే కనిపిస్తున్నాయి. ఒక అధికారిగా ఆరేళ్ల సర్వీసును వదులుకుని బయటకు వచ్చిన తర్వాత, ఇప్పుడు మీడియా వేదికగా తన బాధను చెప్పుకోవడం వల్ల సానుభూతి కంటే విమర్శలే ఎక్కువగా వస్తున్నాయి. ప్రభుత్వం ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకునే అవకాశాలు దాదాపు శూన్యమని సచివాలయ వర్గాలు భావిస్తున్నాయి. అటు నిబంధనలు సహకరించక పోవడం, ఇటు రాజకీయంగానూ, అధికారికంగానూ మద్దతు లేకపో వడంతో ప్రవీణ్ ప్రకాష్ వీఆర్ఎస్ అధికారి హోదాలోనే మిగిలిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు ఇప్పటివరకు రైలు ఎప్పుడు వస్తుందనే దానిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బొబ్బిలి, పార్వతీపురం రైల్వే స్టేషన్‌లను సందర్శించిన రైల్వే ఉన్నతాధికారులు, మే నెలలో సాలూరుకు రైలు వస్తుందని చెప్పారు. కానీ, ఆ మాట కూడా తప్పింది. ఏడాది పూర్తవుతున్నా రైలు సేవలు పునరుద్ధరించకపోవడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు, కేంద్రం స్పందించి రైలును నడపాలంటున్నారు. తమ ప్రయాణ అవస రాలు తీర్చే రైలు సేవలను త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు


## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** జిల్లాలో యూరియా కొరత లేదని, సమృద్ధిగా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి కార్యాలయంలో యూరియా సరఫరా, విక్రయాలు తదితర అంశాలపై రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, సహకార శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు మండల ప్రత్యేక అధికారులు, టాస్క్ ఫోర్స్ టీములు, డివిజన్ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచే యూరియా అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి స్టాక్ పాయింట్ వద్ద ప్రారంభ, ముగింపు నిల్వలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి విక్రయ కేంద్రం వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో సహకార శాఖ ద్వారా 10 కేంద్రాలున్నాయని, అదనంగా 22 విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఏఆర్ఎస్‌కే ద్వారా 18, డీసీఎంఎస్ ద్వారా 27, హాకా ద్వారా 12, రిటైలర్ల ద్వారా 327 కేంద్రాలలో యూరియా విక్రయాలు జరుగుతున్నాయని వివరించారు.




జిల్లాలో 2967 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. జిల్లాలో వరి, మొక్కజొన్న కలిపి మొత్తం 10 రకాల పంటలు 1,26,805 ఎకరాల్లో సాగవుతున్నాయని తెలిపారు. చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదేని సహాయతకు వ్యవసాయ

# మధ్యప్రాచ్యానికి మారిన భారత చమురు కొనుగోళ్లు



భారత్ ముడి చమురు కొనుగోలు విధానాల్లో మార్పులు చేస్తోంది. అమెరికా ఆంక్షల కారణంగా రష్యా చమురు కొనుగోలు క్లిష్టంగా మారిన నేపథ్యంలో భారత్ ఇప్పుడు సురక్షితమైన వనరులను ఎంచుకుంటోంది. రియల్ టైమ్ అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ డేటా ప్రకారం, రష్యన్ ముడి చమురు దిగుమతి జనవరి మొదటి మూడు వారాల్లో రోజుకు 1.1 మిలియన్ బ్యారెల్లకు పడిపోయింది, ఇది గత నెలలో సగటున 1.21 మిలియన్ బ్యారెల్లుగా ఉంది. 2025 మధ్యలో 2 మిలియన్ బ్యారెల్లతో పోలిస్తే దిగుమతులు గణనీయంగా తగ్గాయి. ఈ క్రమంలో భారత్ ఇరాక్, సౌదీ అరేబియా వంటి మధ్యప్రాచ్య దేశాల నుంచి ఎక్కువ చమురును కొనుగోలు చేయడం ప్రారంభించింది. ఇరాక్ ఇప్పుడు రష్యా మాదిరిగానే దాదాపు అదే మొత్తంలో చమురును సరఫరా చేస్తోంది. మరోవైపు, సౌదీ అరేబియా ఎగుమతులు కూడా బాగా పెరిగాయి. 2022 నుంచి చౌక ధరల కారణంగా రష్యా భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా మారినప్పటికీ, ఇటీవలి ఆంక్షలు షిప్పింగ్, బీమా, చెల్లింపులను మరింత క్లిష్టతరం చేశాయి. దీని కారణంగా, భారత శుద్ధి సంస్థలు రష్యన్ చమురును కొనుగోలు చేయడంలో ఎక్కువ జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి.

# రష్యా నుంచి భారత్‌కు చమురు దిగుమతులు తగ్గాయ్




రష్యా నుంచి మన దేశానికి చమురు దిగుమతులు గణనీయంగా తగ్గుతున్నాయి. ఈనెల తొలి 3 వారాల్లో సగటున రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్ల చమురు మాత్రమే దిగుమతి అయ్యింది. 2025 రోజుకు 1.21 మి.బ్యారెళ్ల చమురు దిగుమతి అయ్యింది. గతేడాది మధ్యలో చూస్తే రోజుకు 2 మి.బ్యారెళ్ల చొప్పున ముడిచమురును రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకుందని విశ్లేషణా సంస్థ కెప్లర్ వెల్లడించింది. దేశీయ ముడిచమురు అవసరాల్లో 90 శాతాన్ని మనదేశం దిగుమతి చేసుకుంటోంది. ఇక్కడి రిఫైనరీల్లో దీన్నుంచి పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలను ఉత్పత్తి చేస్తుంటారు. పాశ్చాత్య దేశాల ఆంక్షలు తీవ్రమవ్వడంతో.. డిసెంబరు నుంచి రష్యా ముడిచమురు దిగుమతులను మనదేశం వ్యూహాత్మకంగా తగ్గించుకుంటూ వస్తోంది. పశ్చిమాసియాలోని సంప్రదాయ సరఫరాదార్ల నుంచి మనదేశం దిగుమతులు పెంచుకుంటోంది. కెప్లర్ డేటా ప్రకారం, ఇరాక్ ఇప్పుడు రష్యా స్థాయిలో మనకు ముడిచమురు సరఫరా చేస్తోంది.

# శాంసంగ్ ఇండియా ఐపీఓ లేనట్లే...




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజ సంస్థ, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ తన భారత వ్యాపారాన్ని స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసే ఆలోచన ప్రస్తుతానికైతే లేదని స్పష్టం చేసింది. తన అన్ని ఉత్పత్తుల్లో కృత్రిమ మేధ (ఏఐ)ను అందిపుచ్చుకోవడంతో పాటు, విక్రయాలు పెంచుకునేందుకు వినియోగదారు రుణ విభాగాన్ని మరింత విస్తరించాలని భావిస్తున్నట్లు తెలిపింది. శాంసంగ్ ఆగ్నేయాసియా ప్రెసిడెంట్, సీఈఓ జేబీ పార్క్ మాట్లాడుతూ 'భారత్‌లో తయారీని మరింత విస్తృతం చేయాలనుకుంటున్నాం. ఇక్కడ మొబైల్ ఫోన్ డిస్‌ప్లే తయారీ నిమిత్తం ,ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకానికి దరఖాస్తు చేసుకున్నామ'ని తెలిపారు. భారత విభాగాన్ని పబ్లిక్ ఇష్యూకు తెచ్చే అవకాశాలపై ప్రశ్నించగా..'లేదు. ఇప్పటికైతే అటువంటి ప్రణాళికలేమీ లేవు' అని స్పష్టం చేశారు. కార్పొరేట్ బాండ్లు, సంస్థాగత రుణాల ద్వారా నిధులు సమీకరిస్తామని అన్నారు. వడ్డీలేని రుణాలను గృహోపకరణాలకూ అందించాలని శాంసంగ్ భావిస్తున్నట్లు పార్క్ తెలిపారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లను వడ్డీ రహిత నెలవారీ సులభ వాయిదాల్లో కొనుగోలు చేసుకునే అవకాశాన్ని సంస్థ కల్పిస్తోంది. మొత్తం స్మార్ట్‌ఫోన్ల విక్రయాల్లో 40 శాతానికి పైగా రుణం పైనే కొంటున్నారని పార్క్ తెలిపారు. ఇకపై ఎల్ఈడీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్ల వంటి వాటికీ ఈ సదుపాయాన్ని కల్పించాలనుకుంటున్నట్లు వివరించారు.

# దేశంలో లక్షకు మించి పెట్రోల్ పంపులు



దేశీయంగా పెట్రోల్, డీజిల్ వినియోగానికి తగినట్లుగా, వాటి విక్రయ కేంద్రాల సంఖ్య అధికమవుతోంది. గత దశాబ్దకాలంలోనే దేశంలోని పెట్రోల్ పంపుల సంఖ్య రెట్టింపైందని చమురు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది నవంబరు చివరికి 1,00,266 పెట్రోల్ పంపులున్నాయని.. 2015లో ఈ సంఖ్య 50,451 మాత్రమేనని వెల్లడించింది. వాహన కొనుగోళ్లు భారీగా పెరిగినందున, గ్రామీణ ప్రాంతాలతో పాటు జాతీయ రహదారుల వెంబడీ పెట్రోల్ పంపుల విస్తరణ అధికమవుతోంది. అమెరికా, చైనా తరవాత మనదేశమే అధికంగా పెట్రోల్ పంపులను కలిగిన దేశాల్లో అమెరికా (1,96,643), చైనా (1,15,228) తర్వాత మనదేశమే ఉంది. దేశీయంగా ప్రభుత్వరంగ సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) ఆధ్వర్యంలోనే 90% పైగా పెట్రోల్ పంపులున్నాయి. ప్రైవేట్ రంగ సంస్థల్లో రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్ అనుబంధ సంస్థ నయారా ఎనర్జీ లిమిటెడ్ 6,921, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ – బీపీ సంయుక్తంగా 2,114, షెల్ 346 పెట్రోల్ పంపులను నిర్వహిస్తున్నాయి. 2003–04లో 27 పెట్రోల్ పంపులతో మనదేశంలో ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలు ఆరంభమయ్యాయి.

2015లో మొత్తం 50,451 పెట్రోల్ పంపుల్లో ప్రైవేటువి 2,967 (5.9%), కాగా.. ప్రస్తుతం వాటి వాటా 9.3 శాతానికి పెరిగింది. మన దేశంలో అత్యధికంగా 41,664 పెట్రోల్ పంపులను ఐఓసీ, 24,605 కేంద్రాలను బీపీసీఎల్, 24,418 పంపులను హెచ్‌పీసీఎల్ నిర్వహిస్తున్నాయి. మొత్తం పంపుల్లో గ్రామీణ ప్రాంతాల వాటా దశాబ్దం క్రితం 22% కాగా.. ఇప్పుడు 29 శాతానికి పెరిగింది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్‌తో పాటు సీఎన్‌జీ, ఈవీ ఛార్జింగ్ సదుపాయాలను కూడా ఈ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

# 10 నెలల్లో నాలుగు రెట్లు పెరిగిన రష్యా మద్యం దిగుమతులు



ఈ ఏడాది రష్యా నుంచి భారత్‌కు పెద్ద ఎత్తున మద్యం దిగుమతులు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి 10 నెలల్లో భారత్‌కు రష్యా స్పిరిట్స్ ఎగుమతులు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయని రష్యా వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఫెడరల్ సెంటర్ ఫర్ అగ్రికల్చరల్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ డేటా పేర్కొంది. దీనివల్ల రష్యా ఎగుమతిదారులకు భారత్ ఆకర్షణీయమైన మార్కెట్‌గా మారిందని రష్యా మీడియా అభిప్రాయపడింది. రష్యాకు చెందిన ప్రముఖ ఆర్థిక, వాణిజ్య దినపత్రిక 'వెడొమోస్టి'..

రష్యా వోడ్కా, ఇతర ఆల్కహాలిక్ డ్రింక్స్ ఎగుమతిదారులకు భారత్ ఆకర్షణీయమైన మార్కెట్‌గా అభివృద్ధి చెందుతోంది. 2025, మొదటి పది నెలల కాలంలో రష్యా ఎగుమతిదారులు వోడ్కా, జిన్, విస్కీ, లిక్కర్‌లతో సహా సుమారు 520 టన్నుల స్పిరిట్‌ను భారత్‌కు రవాణా చేశారు. వీటి విలువ రూ. 8 కోట్లకు పైనే ఉంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే పరిమాణంలో మూడు రెట్లు, నగదు పరంగా నాలుగు రెట్లు ఎక్కువని వెల్లడించింది. మొత్తం ఎగుమతుల్లో వోడ్కా అగ్రస్థానంలో ఉంది. 10 నెలల్లో దీని ఎగుమతులు విలువ సుమారు రూ. 6.82 కోట్లుగా ఉన్నాయని వేడోమోస్టి పేర్కొంది.

# జీమెయిల్ అడ్రస్ మార్చుకునే సదుపాయం తీసుకురానున్న గూగుల్




గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ త్వరలో సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రస్తుతం యూజర్లు వాడుతున్న మెయిడ్ ఐడీకి సంబంధించి మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలని భావిస్తోంది. ప్రస్తుతం యూజర్లు తమ ఈ–మెయిల్ అడ్రస్‌ను మార్చుకునే అవకాశం లేదు. అవసరం అనుకుంటే కొత్త అకౌంట్‌ను ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు గూగుల్ క్రమంగా ఇప్పటికే ఉన్న అకౌంట్లనే మార్పు చేసుకునే వీలు కల్పించనుంది.

ఈ అప్‌డేట్‌తో యూజర్లు ప్రస్తుతం ఉపయోగిస్తున్న జీమెయిల్ అకౌంట్‌తోనే కొత్త మెయిల్ పేరుకు మారవచ్చు. అలా మార్పులు చేసిన తర్వాత, పాత జీమెయిల్ అకౌంట్ అడ్రస్‌కు మారుపేరుగా మాత్రమే ఉంటుంది. కాబట్టి, పాత, కొత్త మెయిల్ అడ్రస్‌లకు పంపిన ఈమెయిల్స్ ఒకే ఇన్‌బాక్స్‌కు వస్తాయి. యూజర్లు ఏ మెయిల్ ఐడీనైనా ఉపయోగించి గూగుల్ సర్వీసెస్ కోసం సైన్–ఇన్ అవ్వొచ్చు. అయితే, మెయిల్ అడ్రస్ మార్పు వల్ల ఎలాంటి డేటా నష్టం ఉండదని, అన్ని ఈమెయిల్, ఫోటోలు, ఫైల్స్, మెసేజెస్, యాప్ డేటా అలాగే ఉంటుంది. పాత జీమెయిల్ అడ్రస్ యూజర్‌కే ఉంటుందని, దాన్ని ఇంకొకరెవరూ వాడుకోలేరని గూగుల్ స్పష్టం చేసింది. అయితే, మెయిల్ అడ్రస్ మార్పునకు సంబంధించి కొన్ని షరతులు కూడా ఉన్నాయి. మెయిల్ అడ్రస్ మార్చిన తర్వాత యూజర్లు దన్ని 12 నెలల పాటు మళ్లీ మార్చుకునే, తొలగించే అవకాశం ఉండదు. ఏ అకౌంట్ అయినా దాని జీమెయిల్ అడ్రస్‌ను మూడుసార్లు మాత్రమే మార్చుకునే వీలుంటుందని గూగుల్ పేర్కొంది.

# 'హెర్బల్ టీ' లేబుల్‌పై వ్యాపారులకు ఎఫ్ఎస్ఎస్ఏఐ వార్నింగ్



గత కొంతకాలంగా హెర్బల్ టీ పేరుతో రకరకాల మొక్కలు, మూలికలతో చేసిన టీ పొడుల బ్రాండ్లు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఇటువంటి వాటిని హెర్బల్ టీ పేరుతో విక్రయించవద్దని ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎసేఐ) కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు మొక్కలు, మూలికలతో చేసిన టీగా పేర్కొనవద్దని స్పష్టం చేసింది. సాధారణంగా తేయాకు నుంచి సేకరించినవి కాకపోవడంతో వల్ల టీగా పరిగణించవద్దని, అలా చేస్తే చట్ట ప్రకారం తప్పుదోవ పట్టించినట్టు, నకిలీ ప్రచారం నిర్వహించినట్టుగా భావించాల్సి ఉంటుందని వెల్లడించింది. ఇటీవల హెర్బల్ టీ, ఫ్లవర్ టీ, రూయిబోస్ పేర్లతో అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని పెద్ద ఎఫ్ఎంసీజీ కంపెనీలు సైతం రకరకాల మొక్కల మిశ్రమాలతో తయారైన టీ రకాలను విక్రయిస్తున్నాయి.


ఈ నేపథ్యంలో ఇటువంటి వాటిని హెర్బల్ టీ పేరుతో విక్రయించవద్దని ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎసేఐ) కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు మొక్కలు, మూలికలతో చేసిన టీగా పేర్కొనవద్దని స్పష్టం చేసింది. సాధారణంగా తేయాకు నుంచి సేకరించినవి కాకపోవడంతో వల్ల టీగా పరిగణించవద్దని, అలా చేస్తే చట్ట ప్రకారం తప్పుదోవ పట్టించినట్టు, నకిలీ ప్రచారం నిర్వహించినట్టుగా భావించాల్సి ఉంటుందని వెల్లడించింది.

# రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా...




ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైల్ లోన్లపై వడ్డీ రేట్లను తగ్గించినట్టు ప్రకటించింది. వివిధ రుణాలను బట్టి 30 బేసిస్ పాయింట్లు మొదలుకొని 160 బేసిస్ పాయింట్ల వరకు కోత విధించినట్టు బ్యాంకు అధికారిక ప్రకటనలో తెలిపింది. సవరించిన వడ్డీ రేట్లు డిసెంబర్ 18 నుంచే అమల్లోకి వచ్చాయని పేర్కొంది. ఈ నిర్ణయంతో గృహ రుణాల వడ్డీ రేట్లు 30 బేసిస్ పాయింట్లు తగ్గాయని, దీనివల్ల గతంలో ఇళ్ల రుణాలపై వడ్డీ 7.45 శాతం వర్తించగా, ఇప్పుడిది 7.15 శాతానికి చేరిందని బ్యాంకు వివరించింది. వాహన రుణాలపై వడ్డీ రేట్లను 40 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో ఈ రుణాలు 7.50 శాతం నుంచి, వ్యక్తిగత రుణాలపై అత్యధికంగా 160 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో ఇవి 8.75 శాతం నుంచి లోన్లు మొదలవుతాయి. వడ్డీ రేట్ల తగ్గింపుతో పాటు అర్హత కలిగిన గ్రీన్ ఫైనాన్స్ కింద ఇళ్ల, వాహన రుణాలపై అదనంగా 0.10 శాతం రాయితీ ఇస్తున్నట్టు బ్యాంకు స్పష్టం చేసింది. ఈ నెల ప్రారంభంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) కీలక రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. దీనికి అనుగుణంగానే వివిధ బ్యాంకు రిటైల్ రుణాలపై వడ్డీని తగ్గిస్తున్నాయి.

# ఐఫోన్ ఎస్ఈ సహా పలు మోడళ్లకు యాపిల్ గుడ్‌బై...



టెక్ దిగ్గజం యాపిల్ ఈ ఏడాది అనేక రకాల స్మార్ట్‌ఫోన్ మోడళ్లతో పాటు ఐప్యాడ్, మ్యాక్, వాచ్, ఇతర డివైజ్‌లను గుడ్‌బై చెప్తోంది. థర్డ్ పార్టీ రిటైల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి చోట్ల ఆయా ఫోన్లు అందుబాటులో ఉంటాయి. కానీ, స్టాక్ పూర్తయిన తర్వాత అవి కూడా మార్కెట్ల నుంచి పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉంటుంది. యాపిల్ సంస్థ అమ్మకాల ఉంచి తొలగించిన స్మార్ట్‌ఫోన్‌లలో ఐఫోన్ ఎస్ఈ, 14, 14 ప్లస్, 15, 15 ప్లస్, 16 ప్రో, 16 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. అలాగే, ఐఫోన్ ఎస్ఈ మోడల్ ఆగిపోవడం మూలంగా టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోన్‌ను విక్రయించదు. ఐప్యాడ్‌లకు సంబంధించి ఐప్యాడ్ ప్రో(ఎం4 చిప్), ఐప్యాడ్ ఎయిర్ (ఎం2), ఐప్యాడ్(10 జనరేషన్), యాపిల్ వాచ్ అల్ట్రా 2, యాపిల్ వాచ్ సిరీస్ 10, యాపిల్ వాచ్ ఎస్ఈ (సెకెండ్ జనరేషన్) సహా మ్యాక్‌బుక్‌లో పలు డివైజ్‌లను కూడా అమ్మకాల నుంచి తొలగించింది. ఇతర పరికరాల్లో ఎయిర్‌పాడ్స్ ప్రో(సెకెండ్ జనరేషన్), విజన్ ప్రో(ఎం2 వెర్షన్) వంటి వాటి విక్రయాలను నిలిపేసింది. యాపిల్ సంస్థ అమ్మకాల ఉంచి తొలగించిన స్మార్ట్‌ఫోన్‌లలో ఐఫోన్ ఎస్ఈ, 14, 14 ప్లస్, 15, 15 ప్లస్, 16 ప్రో, 16 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. అలాగే, ఐఫోన్ ఎస్ఈ మోడల్ ఆగిపోవడం మూలంగా టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోన్‌ను విక్రయించదు.

అలాగే, ఐఫోన్ ఎస్ఈ మోడల్ ఆగిపోవడం మూలంగా టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోన్‌ను విక్రయించదు. ఐప్యాడ్‌లకు సంబంధించి ఐప్యాడ్ ప్రో(ఎం4 చిప్), ఐప్యాడ్ ఎయిర్ (ఎం2), ఐప్యాడ్(10 జనరేషన్), యాపిల్ వాచ్ అల్ట్రా 2, యాపిల్ వాచ్ సిరీస్ 10, యాపిల్ వాచ్ ఎస్ఈ (సెకెండ్ జనరేషన్) సహా మ్యాక్‌బుక్‌లో పలు డివైజ్‌లను కూడా అమ్మకాల నుంచి తొలగించింది.

# అనంతపురానికి మహర్దశ




**అనంతపురం,తెలంగాణ దిశ :** పారిశ్రామిక అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే నినాదంతో పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు భారీ పెట్టుబడులు వస్తున్నాయి. రేమండ్ గ్రూప్, స్కై ఫ్యాక్టరీ, గిన్‌ఫ్రా ప్రెసిషన్, సుగ్నా స్పాంజ్ పవర్ వంటి కంపెనీలు.. భారీ పెట్టుబడులుతో యూనిట్లను నెలకొల్పడానికి ముందుకు వచ్చాయి. కాగా, ఏడాదిన్నర కాలంలోనే అనంతపురం జిల్లాలో రూ. 4,194 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.వ్యవసాయంతో పాటు పారిశ్రామిక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో అడుగులు వేస్తోంది. అందులో భాగంగాపెట్టుబడులు ఆకర్షించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది ఏపీ ప్రభుత్వం. అయితే పరిశ్రమలను ఒకేచోట కేంద్రీకృతం చేయకుండా.. జిల్లాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తోంది.

అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా అనంతపురం జిల్లాకు పరిశ్రమల రాకతోనే ఆర్థిక పురోగతి సాధ్యమవు తుందని విశ్వసిస్తోంది. అందులో భాగంగా ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేసేందుకు ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది. జిల్లాకు క్యూ కట్టేలా.. రాయితీలు, ప్రోత్సాహకాలు, భూమి, నీరు కేటాయింపులు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తోంది. ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ. 4,194 కోట్ల పెట్టుబడులు అనంతపురం జిల్లాకు వచ్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. దీని ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 3 వేల మందికి పైగా ఉద్యోగాలు రానున్నట్లు చెప్పింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో అనంతపురం జిల్లాకు పలు రకాల పెట్టుబడులు రాగా.. ఇప్పటికే సీఎం చంద్రబాబు కొన్నింటికి శంకుస్థాపన కూడా చేశారు.ప్రభుత్వం చెప్పిన వివరాల ప్రకారం.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో.. రేమండ్ గ్రూప్ మూడు యూనిట్లను నెలకొల్పనుంది.ఈ మేరకు ఆ సంస్థ రూ. 1200 కోట్ల పెట్టబడులు పెట్టనుంది. ఇందులో రాప్తాడు దగ్గర అప్పారెల్ పార్కు కోసం రూ. 497 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి వద్ద ఆటో కాంపొనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంటు నెలకొల్పడానికి రూ. 441 కోట్లు, టేకులోడు వద్ద ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ కోసం రూ. 262 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ మూడు యూనిట్లతో.. ఫ్యాక్టరీ అనే సంస్థ కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం వద్ద ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందు రూ. 1,300 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వెయ్యి ట్యాక్సీల తయారీ లక్ష్యంగా ఈ యూనిట్ 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభించనుంది. ఈ పరిశ్రమ ద్వారా 180 మందికి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. దీనికి సమీపంలోనే గిన్‌ఫ్రా ప్రెసిషన్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ.. బై మాడ్యూలర్ ఛార్జ్ సిస్టమ్స్ తయారు చేసేందుకు యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు రూ. 1,150 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ సంస్థ 121 ఎకరాల్లో తయారీ యూనిట్ నెలకొల్పేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.తాడిపత్రి మండలం బోగసముద్రం వద్ద కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుగ్నా స్పాంజ్ పవర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ.. మరో యూనిట్ నెలకొల్పేందుకు రూ. 1,247 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందింది.

# కూచిపూడిలో గిన్నిస్ వరల్డ్ రికార్డు

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన భారీ కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీ చైతన్య స్కూల్, గోదావరిఖని కు చెందిన విద్యార్థినులు వి. మాన్విత మరియు ఎ. శైషిక గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన బృందంలో భాగస్వాములై అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. నాట్యాచార్యులు దగ్గుల జ్యోతిర్మయి పర్యవేక్షణలో కఠిన సాధనతో కూచిపూడి నృత్యంలో విశేష ప్రతిభను కనబరిచి ఈ అంతర్జాతీయ గుర్తింపును పొందారు. సంప్రదాయనృత్య కళలోచిన్న వయసులోనే ఇంతటి ఘనత సాధించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంచిర్యాల జోన్ఏజీఎం అరవింద్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ బి. నాగరాజు, ఇన్‌చార్జ్అనిల్ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం పాఠశాలకు, పట్టణానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.



# సింగరేణి బొగ్గు గని కార్మికులకి అండగా నిలుస్తున్న రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్

**రామగుండం,తెలంగాణ దిశ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్.నినినిరామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ సింగరేణి బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్య మారు పేర్ల సమస్య ఈ సమస్యను త్వరిత గతిన పరిష్కారం చేయాలని సీతా కాలం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ప్రస్తావించడం ప్రభుత్వాన్ని ఇట్టి సమస్యలను కాలయాపన జరగకుండా త్వరితగతిన పరిష్కారం కావాలి అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం ఇంకా సింగరేణి బొగ్గు గని కార్మికులకు సౌకర్యాల మెరుగు కోసం సింగరేణిలో స్థానికులకు సింగరేణి బొగ్గు గని కార్మికులు పిల్లలు ఉద్యోగాలలో స్థిరపడాలి సింగరేణిలో అవకాశాల కల్పన కోసం విశేష కృషి చేస్తున్నారు అని జిల్లా



కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ లు అన్నారు. రామగుండం నియోజక వర్గంలో ప్రతి కుటుంబం ఆనందం గా ఉండాలి అనీ కుటుంబం లో అర్హత ఉన్న యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు రావాలి అని గత ఏడాది క్రింద గోదావరిఖని జవహర్ లాల్ స్టేడియం (సింగరేణి స్టేడియం) లో జాబ్ మేళా నిర్వహించడం అనేక కంపెనీలు ఈ జాబ్ మేళా ద్వారా ఈ ప్రాంత యువతి యువకులకు ఎంపిక చేసి వారికి అక్కడిక్కడే నియామక పత్రాలు అందించడము జరిగింది తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ వారు వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని. అదే విధంగా బీసీ సమాజం ఎన్నో కులవృత్తులు కుల వృత్తి మరుగున పడకుండా వారి ప్రోత్సాహం అందించాలి అని గౌడ్ కులస్తులు గోల్డ్ స్మిత్ ఇలా అనేక రకాల కుల వృత్తి చేస్తూ జీవనోపాధి పొందుతూ ఉన్న వారికి ప్రభుత్వ పన సహాయం అందించాలని కోరడం అన్ని వర్గాల ప్రజల వారికున్న మమకారం తెలిజేస్తుంది అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ లు అన్నారు.

రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఎమ్మెల్యే గా ఎన్నికైన రెండు సంవత్సరాల కాలం లో అనేక రకాల అభివృద్ధి కి మరియు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకి అందించాలని చేస్తున్న కృషి కి అన్ని వర్గాల ప్రజలు తమ తమ మద్దతు తెలుపుతున్నారు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ లు అన్నారు. రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వం జిల్లా వ్యాప్తంగా ప్రజల మద్దతు పెరుగుతుంది రానున్న రోజుల్లో వచ్చే ప్రతి ఎన్నికల లలో కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు గెలిపిస్తారు ప్రజా పాలను ఆశీర్వాదం అందిస్తారు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ లు అన్నారు.

## ఈత చెట్టు మీద నుండి జారిపడ్డ గీత కార్మికునికి తీవ్ర గాయాలు..

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** పేరా పల్లికి చెందిన తోడేటి చిన్న కనకయ్య అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి గాయాల పాలయ్యాడు. వివరాలకు వెళితే కమాన్ పూర్ మం డలం పేరపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తోడేటి చిన్న కనకయ్య గీత వృత్తిలో భాగంగాసాయంత్రం ఈత చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా అది గమనించిన తోటి గీతా కార్మికులు హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చెట్టుపైనుండి కిందపడిన గీత కార్మికునికి ప్రభుత్వపరంగా ఎక్స్‌గ్రేషియా ఇప్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్యపేరపల్లి గీత కార్మికులు కోరారు.



# ఐఎన్టియూసిలో చేరిన ఏఐటియుసి నాయకులు



**కమాన్‌పూర్,తెలంగాణ దిశ:** సింగరేణి సంస్థ ఏఐటీయూసీ నాయకులు ఐఎన్టీయూ సీలో చేరగాని ఆర్జీ3 ఓసీ1లో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ఆహ్వానించి కండువా కప్పారు. నిసింగరేణి ఆర్జీ3 ఓసీ1లో పనిచేస్తున్న ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు మునిశెట్టి నరేష్ కుమార్ (డ్రిల్ ఆపరేటర్), మేకల చంద్రమోళి (ఈపీ ఆపరేటర్) మరియు మల్లాడి సమ్మిరెడ్డి (ఈపి ఆపరేటర్)లు ఐఎన్టియుసి అనుబంద సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ లో చేరారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఎర్రజెండా యూనియన్ కార్మికుల సమస్యలపై పట్టించుకోకపోవడంతో, యూనియన్ పై నమ్మకం కోల్పోయి నిమ్మకు నీరెత్తినట్టు ఉన్న సందర్భంలో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఐఎన్టియూసి సెక్రెటరీ జనరల్ మినిమం వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఆకర్షితులై, కార్మికుల కోసం ఐఎన్టీయూసీలో పరంగా పనిచేస్తామని ముందుకు వచ్చిన నరేష్ కుమార్, చంద్రమోళి, సమ్మిరెడ్డి గార్లను ఆహ్వానిస్తూ ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆర్జి3 ఓసి1లో ఉద్యోగుల సమక్షంలో ఐఎన్టియూసి కండువా కప్పి స్వాగతించారు. రెండు సంవత్సరాలు గడిచిన దీర్ఘకాలిక సమస్యలతో కార్మికులు బాధపడుతున్నారని, ఐఎన్టియూసి ఒక్కటే కార్మికుల పోరాటంలో ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గోవును రక్షించిన గౌతమేశ్వర గోశాల నిర్వాహకులు

**మంథని,తెలంగాణ దిశ :** మంథని పట్టణములోని నాగుల సంధి సమీపంలోని శ్రీరాంబట్ల శీనివాస్ ఇంటి సమీపంలోనీ మురుగునీటి కాలు వలో పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నా గోవును మంథని గౌతమే శ్వర గోశాల నిర్వాహకులు శుక్రవారం రక్షించారు. మురుగు నీటి కాలువలో గోవు పడిందని పట్టణ చెందిన లంబు ప్రభాక ర్, రేపాల శ్రీనివాస్ లు శ్రీ గౌతమేశ్వర గోశాల నిర్వాహకులకు ఫోన్ చేయగా వెంటనే స్పందించినవారు సంఘటన స్థలానికి చేరుకొని గోమాతను సురక్షితంగా రక్షించారు. గోవును రక్షించిన తర్వాత వైద్య సిబ్బందికి ఫోన్ చేసి ప్రథమ చికిత్స నిర్వహించారు. శ్రీ గౌతమేశ్వర గోశాల చైర్మన్ ఆకుల విద్యాసాగర్,చోటు లకు స్థానికులు విజయ్ తమన్,రేపాల శ్రీనివాస్, లంబు ప్రభాకర్ లు సహాయాన్ని అందించారు.

# కొత్తగా లాజిస్టిక్ హబ్స్..

## భారీగా పెరగనున్న భూముల ధరలు, ఉద్యోగాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ప్రస్తుతం నిర్మాణంలో ట్రిపులార్‌తో హైదరాబాద్ నగర విస్తీర్ణం మరింత పెరగనుంది. దీంతో అవుటర్ రింగ్ రోడ్డు, ట్రిపులార్‌ల మధ్య అభివృద్ధిని పరుగులు పెట్టించాలని అధికారులు నిర్ణయించారు. లాజిస్టిక్ హబ్స్ ఏర్పాటు చేయనున్నారు. అవుటర్ రింగ్ రోడ్డు, ప్రాంతీయ వలయ రహదారి మధ్య ప్రాంతాన్ని ప్రభుత్వం భవిష్యత్ అభివృద్ధికి కేంద్రంగా ఎంచుకుంది. ఫోర్త్ సిటీ ఈ జోన్‌లోనే రూపుదిద్దుకోనుండటంతో మౌలిక వసతులపై దృష్టి పెరిగింది. నగర విస్తరణను ప్లాన్ చేసిన పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ప్రాంతాన్ని ప్రత్యేక గ్రోత్ కారిడార్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.విజన్ డాక్యుమెంట్ ప్రకారం ఈ కారిడార్‌లో శాటిలైట్ టౌన్‌షిప్‌ల ఏర్పాటు కీలకంగా మారింది. రవాణా రంగానికి అవసరమైన లాజిస్టిక్ హబ్‌లు కూడా ప్రధాన ప్రాజెక్టులుగా ప్రతిపాదించారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో వీటి డిజైన్, అమలు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. గతంలో పటాన్‌చెరు పరిధిలోని లక్డారం, పటాన్‌చెరు ప్రాంతాల్లో లాజిస్టిక్ పార్కుల ప్రతిపాదనలు వచ్చినా అవి కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు కొత్త విజన్‌తో మళ్లీ ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. ఈ అభివృద్ధి ప్రాంతాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో లాజిస్టిక్ మౌలిక వసతులు ఏర్పాటుకానున్నాయి. కంటెయినర్ డిపోలు, కంటెయినర్ స్టేషన్లు, ఫ్రీ వేర్‌హౌజింగ్ జోన్లు, ఫ్రైట్ విలేజ్‌లు, ఆధునిక గోదాములు, కోల్డ్ స్టోరేజీ యూనిట్లు, ఎయిర్ కార్గో కాంప్లెక్సులు, సరుకు ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూనిట్లు, ఇవి అన్నీ ఒకే ప్రాంతంలో ఉండేలా సమగ్ర ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం నగరంలో సరకు రవాణా వల్ల ట్రాఫిక్ భారం పెరుగుతోంది. దీనికి పరిష్కారంగా లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాలను శివార్లకు తరలించాలనే ఆలోచనకు లాజిస్టిక్ హబ్‌లు బలంగా నిలుస్తున్నాయి. బాటసింగారం, మంగళపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే రెండు హబ్‌లు ఉన్నాయి. మహానగరం చుట్టూ కనీసం పది లాజిస్టిక్ హబ్‌లను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో హెచ్ఎండీఏ అడుగులు వేస్తోంది. బ్లూ గ్రీన్ మొబిలిటీ కాన్సెప్ట్ ఆధారంగా ప్రజా రవాణా, సరుకు రవాణాకు ప్రత్యేక మార్గాలు సిద్ధం కానున్నాయి.ఈ ప్రాజెక్టుల ప్రభావంతో ఓఆర్ఆర్, ట్రిపులార్‌ల మధ్య ప్రాంతాల్లో భూముల విలువలు గణనీయంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. శాటిలైట్ టౌన్‌షిప్‌లు, వేర్‌హౌజ్ జోన్లు, ఇండస్ట్రియల్ యూనిట్లు రావడంతో రియల్ ఎస్టేట్ డిమాండ్ వేగంగా పెరుగుతుంది. నివాస ప్రాజెక్టులు, కమర్షియల్ స్పేస్‌కు మంచి మార్కెట్ ఏర్పడనుంది. ఉద్యోగాల పరంగా చూస్తే లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్, వేర్‌హౌజింగ్, కోల్డ్ స్టోరేజీ, ప్యాకింగ్, ఐటీ సపోర్ట్, మేనేజ్‌మెంట్ రంగాల్లో వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు రానున్నాయి. ప్రత్యక్ష ఉద్యోగాలతో పాటు పరోక్షంగా అనేక చిన్న వ్యాపారాలు ఎదిగే అవకాశం ఉంది.

# ఏపీలో కొత్తగా నాలుగు విద్యుత్ ప్లాంట్లు



**నెల్లూరు,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యకు చెక్ పెట్టేస్తోంది! రాష్ట్రంలో కొత్తగా నాలుగు చోట్ల చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు రానున్నాయి. విశాఖ, గుంటూరు తర్వాత ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ ప్లాంట్లు కొలువుదీరనున్నాయి. దీనితో పర్యావరణానికి మేలుతో పాటు, విద్యుత్ అవసరాలు తీరనున్నాయి. ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసేలా నాలుగు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకున్నారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారాయణ, ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై డిస్కంల అధికారులు, ప్లాంట్ల నిర్వాహకులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం కొత్తగా ఏర్పాటుచేస్తున్న నాలుగు ఘన వ్యర్థాల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నుంచి వచ్చే కరెంటును డిస్కంలు కొనుగోలు చేస్తాయి. దీనివల్ల రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా పెరుగుతుంది.ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులలో ఇప్పటికే ఇలాంటి ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో కొత్త ప్లాంట్లు రానున్నాయి. ఈ ప్లాంట్లు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఈ కొత్త ప్లాంట్లు పూర్తయితే, రాష్ట్రంలో రోజుకు 7వేల టన్నుల ఘన వ్యర్థాలను విద్యుత్తుగా మార్చవచ్చు. ఇది పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం అనేది ఒక ఆధునిక పద్ధతి. దీనివల్ల చెత్తను పారవేయడం సులభం అవుతుంది. అలాగే, కరెంటు కూడా ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రక్రియలో, వ్యర్థాలను కాల్చి లేదా ఇతర పద్ధతుల ద్వారా వేడి చేసి, ఆ వేడితో టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. 'వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, రాష్ట్రానికి అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చవచ్చు' అన్నారు మంత్రి నారాయణఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యేలా చూస్తాం.. డిస్కంలు, ప్లాంట్ల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలి' అన్నారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న నాలుగు కొత్త ప్లాంట్లకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు ఒక్కో ప్లాంట్ ఏర్పాటుకు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే పట్టణ, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల నుంచి వచ్చే 7,500 టన్నుల వ్యర్థాలలో 7,000 టన్నులు ఈ ప్లాంట్లకు వెళ్తాయన్నారు. మిగిలిన 500 టన్నుల వ్యర్థాల నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఈ ప్లాంట్ల నిర్మాణం వచ్చే రెండేళ్లలో పూర్తవుతుందని.. మార్కెట్ వ్యర్థాల నిర్వహణకు ఏడు ప్లాంట్లు, విశాఖ, విజయవాడ, తిరుపతిలో మూడు ఈ-వేస్ట్ ప్లాంట్లు, మరో మూడుచోట్ల చికెన్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలుస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.ఈ కొత్త విద్యుత్ ప్లాంట్లు వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. దీనివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుంది. ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుంది. ఈ ప్లాంట్లు పూర్తయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరడంతో పాటు, వ్యర్థాల నిర్వహణ సమస్య కూడా పరిష్కారం అవుతుంది. ఈ-వేస్ట్ ప్లాంట్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయడానికి ఉపయోగపడతాయి. చికెన్ వేస్ట్ ప్లాంట్లు మాంసం వ్యర్థాలను ఉపయోగించుకుంటాయి. ఈ విధంగా, రాష్ట్రం వ్యర్థాల నిర్వహణలో ఒక ముందడుగు వేస్తోంది.

# హెచ్-1 వీసాలపై కక్ష సాధింపు ధోరణి




న్యూఢిల్లీ: వీసా కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. భారత విదేశా ంగశాఖ అమెరికాతో సంప్రదింపులు జరిపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు. అయితే ఇదంతా కేవలం భారత్ పట్ల ట్రంప్ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిగానే గుర్తించాలి. ప్రజలు ఇబ్బంది పడుతున్నా, టెక్ కంపెనీలు సూచించినా ట్రంప్ వైఖరిలో మార్పు రాలేదు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత భారత్‌కు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు అన్ని రకాలుగా భారత్‌ను కష్టాల్లో పడేశాయి. హెచ్ 1 బీ వీసాల ఫీజు భారీగా పెంచేశారు. హెచ్ 1బీ వీసా ఫీజులను ఏడాదికి1,00,000 డాలర్లు వరకు పెంచారు. హెచ్ 1బీ వీసాల రుసుము పెంచిన కొన్ని రోజులకు మరో దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. విదేశీ చిత్రాలపై ఏకంగా 100 శాతం టారీఫ్‌లు విధించారు. అమెరికాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ ఉంటుంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో భారత చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. ఇంతటితో ట్రంప్ కక్ష సాధింపు చర్యలు ఆగలేదు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే బియ్యంపై 50 శాతం టారీఫ్‌లు విధించారు. ఒకరకంగా చెప్పాలంటే 2025లో భారత్, అమెరికాల మధ్య సంబంధం టారీఫ్‌ల వివాదంతోటే గడిచిపోయింది. అవకాశం ఉన్న ప్రతీ దానిపై ట్రంప్ టారీఫ్‌లు వేసేశారు. తమ దేశంతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కోపంతో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కారణంతో ఆగస్టు నెలలో భారత్‌పై ఏకంగా 50 శాతం టారీఫ్‌లు వేశారు. రెండు దేశాల మధ్య చర్చలు జరిగినా ఫలితం లేకుండా పోయింది. రష్యాతో ఇండియా ఆయిల్ కొనుగోలు

## అధికాంలోకి వచ్చిన ఏడాదిగా బెదిరింపులు ట్రంప్ తీరుపై ఇంటాబయటా విమర్శలు

చేయటం ఇష్టం లేని ట్రంప్ బెదిరింపులకు దిగారు. రష్యాతో వ్యాపారం మానుకోకపోతే మరిన్ని టారీఫ్‌లు వేస్తామని హెచ్చరిరిరు. ఇలాంటి సమయంలో గత ఆగస్టు నెలలో ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. అక్కడ మోదీ, పుతిన్, జిన్ పింగ్ కలిశారు. పలు ఒప్పందాలు చేసుకున్నారు. ఈ ముగ్గురూ కలవటంపై ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో సెప్టెంబర్ 5వ తేదీన క్రిప్టిక్ మెసేజ్ పెట్టారు. డిసెంబర్ 8వ తేదీన అధ్యక్షుడు ట్రంప్ వైట్ హౌస్‌లో మాట్లాడుతూ అమెరికాలోని రైతులకోసం మల్టీ బిలియన్ డాలర్ రిలీఫ్ ఫ్యాకేజ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా భారత్, ఇతర ఆసియా దేశాలనుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులపై విమర్శలు సైతం గుప్పించారు. ఇతర దేశాలనుంచి వస్తువుల్ని అమెరికాలోకి దిగుమతి చేసుకోవటం స్థానిక ఉత్పత్తిదారులకు సవాలుగా మారిందని అన్నారు. స్థానిక ఉత్పత్తిదారులను రక్షించటం కోసం,
దిగుమతులకు అడ్డుకట్ట వేయటం కోసం భారీ మొత్తంలో టారిఫ్‌లు వేస్తామని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ.. 'రైతులు ఎంతో అవసరమైన జాతీయ ఆస్థి. అమెరికాకు వెన్నెముక లాంటి వారని అన్నారు. రష్యా, చైనాలను తమ దారిలోకి తెచ్చుకోవడానికి భారత్‌ను అమెరికా పావుగా వాడుకుంటోందని అమెరికాకు చెందిన రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ తీసుకునే నిర్ణయాలవల్ల అమెరికాకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే సంబంధాలు మరింత దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నారు. అయితే, రెండు దేశాల మధ్య భవిష్యత్ వాషింగ్టన్, ఢిల్లీ తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. 2026లో అయినా రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అమెరికన్లు కూడా ఆశగా ఉన్నారు. ముఖ్యంగా వీసా వ్యవహారాలపై సరైన నిర్యం తీసుకోకుంటే తక్షణ ఇబ్బందులు తప్పేలా లేవు.

# స్త్రీ నిధి పేరుతో యాప్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మరింత వేగంగా, సులభతరంగా సేవలు అందించేందుకు టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకుంటోంది. ప్రజలు తమ మొబైల్ నుంచే అన్నీ సేవలు పొందేలా డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తుంది. ఇటీవల మీ సేవకు వెళ్లాల్సిన అసవరం లేకుండా మీ సేవ యాప్‌ను తీసుకురాగా.. దీని ద్వారానే ప్రజలు ఇన్ కమ్, కులం, రెసిడెన్షియల్ సర్టిఫికెట్ లాంటివి పొందవ చ్చు. ఇక రేషన్ కార్డు వివరాలు, డీలర్ వద్ద ఎంత స్టాక్ ఉందనేది తెలుసుకునేందుకు ఇటీవల టీ రేషన్ యాప్ ప్రారంభించింది. అలాగే రైతుల కోసం కొద్దిరోజుల క్రితం యూరియా బుక్ చేసుకునేందుకు యాప్ లాంచ్ చేయగా.. తాజాగా మహిళలకు ఉపయోగపడేలా కొత్త యాప్ తెచ్చింది.మహిళా పొదుపు సంఘాలకు ఆర్థికంగా తొడ్పాటు అందించేందుకు ప్రభుత్వం స్త్రీ నిధి పేరుతో రుణాలు మంజూరు చేస్తోన్న విషయం తెలిసిదే. ఈ రుణాలను సులువుగా పొందేలా మన స్త్రీనిధి పేరుతో యాప్ తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా ఇంటి నుంచే మహిళలు లోన్ కోసం అప్లై చేసుకోవచ్చు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అసవరం లేదు. ఇప్పటికే రుణం తీసుకున్నవారే కాకుండా కొత్తగా లోన్ తీసుకోవాలనుకునేవారు ఈ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే మహిళలు తాము నెలనెలా చెల్లించే వాయిదాల సొమ్మును ఈ యాప్ ద్వారా తెలుసుకో వచ్చు. కొంతమంది తమ సభ్యులకు తెలియకుండా నిధులను పక్కదారి పట్టిస్తున్నారు. ఇప్పుడు ప్రతీ మహిళ తాము చెల్లించిన డబ్బులు అకౌంట్లో పడ్డాయా లేదా అనేది చెక్ చేసుకోవచ్చు.ఒకవేళ డబ్బులు జమ కాకపోతే అధికారులను వెంటనే సంప్రదించవచ్చు. అలాగే గతంలో చెల్లించిన సొమ్మును బట్టి ఎంత రుణం వస్తుంది.. ?రుణం పొందిన తర్వాత స్టేటస్ ఏంటి..? ఎవరి దగ్గర పెండింగ్ ఉంది..? అనే అన్నీ వివరాలను స్త్రీ నిధి యాప్ ద్వారా తెలుసుకునే అవకాశముంది.డౌన్‌లోడ్ ఎలా చేసుకోవాలంటే..? గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి మన స్త్రీనిధి అని సెర్చ్ చేయండి, మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి. -ఫోన్ నెంబర్ టైప్ చేసి రిజిస్టర్ అవ్వండి. మీ సంఘం వివరాలు, లోన్ల వివరాలు చెక్ చేసుకోండి

# నిమ్స్ ఉద్యోగుల నిరీక్షణకు తెర

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఉద్యోగుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. వీరు కోరుతున్న విధంగా ఆర్జిత సెలవుల నగదు మార్పిడి సౌకర్యాన్ని కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నం. 230 జారీ చేసింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక చొరవతో ఈ సమస్య పరిష్కారమైంది. ఎయిమ్స్ పే స్కేల్స్ పొందుతున్న రెగ్యు లర్ సిబ్బందికి ఇకపై రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ సెలవులను సరెండర్ చేసి నగదు పొందే వీలుంటుంది. హైదరాబా ద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆసుపత్రిలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా మిగిలిపోయిన 'ఆర్జిత సెలవుల నగదు మార్పిడి' సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో.. ప్రభుత్వం దీనికి సంబంధించి కీలకమైన ఉత్తర్వులను (జీవో నంబర్ 230) విడుదల చేసింది.నిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎయిమ్స్ తరహాలో శాలరీలు అమలులో ఉన్నాయి.అయితే.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే 'సెలవుల నగదు మార్పిడి' సదుపాయం వీరికి గతంలో వర్తించేది కాదు. దీనివల్ల ఉద్యోగులు తమ విధి నిర్వహణలో భాగంగా వాడుకోకుండా మిగిలిపో యిన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం ఉండేది కాదు. ఈ సమస్యను పరిష్కరించాలని నిమ్స్ ఉద్యోగ సంఘాలు.. ముఖ్యంగా నర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు చాలా కాలంగా పోరాడుతున్నారు. ఇటీవల వారు మంత్రిని కలిసి విన్నవించగా.. ఆయన సానుకూలంగా స్పందించి అధికారులను సమన్వయం చేశారు.ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. తెలంగాణ సెలవు నిబంధనలు -1933 ఇకపై నిమ్స్ ఉద్యోగులకు కూడా వర్తిస్తాయి. దీనివల్ల.. ఉద్యోగులు తమ ఖాతాలో ఉన్న ఆర్జిత సెలవులను ప్రభుత్వానికి అప్పగించి (సరెండర్ చేసి), దానికి సమానమైన నగదును పొందే వీలుంటుంది. ఇది అత్యవసర సమయాల్లో లేదా పదవీ విరమణ సమయంలో వారికి పెద్ద ఆర్థిక ఆసరాగా మారుతుంది. రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నిమ్స్ సిబ్బందికి కూడా ఈ హక్కు లభించడం వల్ల వారిలో వివక్ష తొలగిపోతుంది. పగలు, రాత్రి తేడా లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సేవలు అందించే నర్సులు.. పారామెడికల్, ఇతర సాంకేతిక సిబ్బందిలో ఈ నిర్ణయం నూతనోత్సాహాన్ని నింపుతుంది.
ఆరోగ్య శాఖలో పనిచేసే సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల ఆసుపత్రుల పనితీరు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. నిమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో పనిచేసే వారికి ఇలాంటి రాయితీలు ఇవ్వడం వల్ల వారు మరింత నిబద్ధతతో పనిచేస్తారని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు.
హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు ఈ జీవోను జారీ చేస్తూ.. నిబంధనల అమలులో పారదర్శకత ఉండాలని సూచించారు.ఈ నిర్ణయం పట్ల నిమ్స్ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తమ దీర్ఘకాలిక సమస్యను అర్థం చేసుకుని.. తక్షణమే జీవో వచ్చేలా కృషి చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహాకు ఉద్యోగ సంఘాలు కృతజ్ఞతలు తెలుపుతున్నాయి. వేలాది మంది కుటుంబాలకు ఈ నిర్ణయం ద్వారా మేలు జరగనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ సానుకూల అడుగు ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి కూడా దారి చూపుతుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# గీతకార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లేవి?



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**గీతకార్మికుల రక్షణ కోసం ఇవ్వాల్సిన కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వహిస్తున్నది. ఏడాదిన్నర గడిచినా రెండో విడత పంపిణీపై దృష్టి పెట్టడంలేదు. దీనిపై గీతకార్మికులు, సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తాటిచెట్టుపై నుంచి పడి ఏటా చాలామంది కల్లుగీత కార్మికులు ప్రాణాలను కోల్పోవడాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రమాదాల నివారణ కు, తాటిచెట్లను సులభంగా ఎక్కేందుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానంతో సేఫ్టీ మోకులను రూపకల్పన చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దాదాపు రూ.8 కోట్లు కేటాయించింది. ఐఐటీ హైదరాబాద్ సహకారంతో సేఫ్టీ మోకు లు రూపొందించింది. ఒక్కో మోకుకు దాదాపు రూ.12వేలు ఖర్చయింది. అన్ని పరీక్షలు నిర్వహించి 'కాటమయ్య రక్షణ కిట్ల పేరిట' పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్‌తో రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం 10 వేల కిట్లను గీతకార్మికుల కు పంపిణీ చేసింది. బీఆర్ఎస్ సర్కారు సిద్ధం చేసి ఉంచిన వాటిని.. తామే ఇస్తున్నట్టుగా కాంగ్రెస్ నేతలు ప్రచారం చేసుకున్నారు. త్వరలోనే రెండో విడత కిట్లను పంపిణీ చేస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించినా ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో 2లక్షలమంది కల్లుగీత కార్మికు లు ఉన్నా.. ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదు. దీంతో కాటమయ్య కిట్ల పంపిణీ అటకెక్కింది. సర్కారు తీరుపై గీతకార్మికులు, గౌడ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో యుద్ధ విమానాల తయారీ..

**- భారత వాయుసేన కోసం 80 'సీ-130జే సూపర్ హెర్క్యులస్' విమానాల తయారీకి అవకాశం**
**- ఐఏఎఫ్‌తో ఒప్పందం కుదిరితే హైదరాబాద్‌లోని 'టాటా లాక్‌హీడ్ మార్టిన్'లోనే పూర్తిస్థాయి విమానాల అసెంబ్లింగ్**
**- ఇప్పటికే ఇక్కడ తయారైన 250 విమానాల తోక భాగాలు అమెరికాకు ఎగుమతి**



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** భాగ్యనగరం త్వరలోనే భారీ రవాణా విమానాల త యారీ కేంద్రంగా (ఏరోస్పేస్ హబ్) మారబోతోంది. భారత వాయుసేన (ఐఏఎఫ్) తన అవసరాల కోసం 80 కొత్త సరుకు రవాణా విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించడంతో,అంతర్జాతీయ దిగ్గజం లాక్‌హీడ్ మార్టిన్ తన 'సీ-130జే సూపర్ హెర్క్యులస్' విమానాలను హైదరాబాద్‌లోనే తయారు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. ప్రస్తుతం ఈ విమానాలకు సంబంధించిన తోక భాగాలను హైదరాబాద్‌లోని 'టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్' యూనిట్‌లో తయారు చేస్తున్నారు. ఇప్పటివరకు 250 యూనిట్లను అమెరికాకు పంపారు. వాయుసేనతో ఒప్పందం ఖరారైతే, అమెరికా వెలుపల ఈ విమానాలను పూర్తిస్థాయిలో తయారు చేసే ఏకైక కేంద్రంగా హైదరాబాద్ నిలుస్తుంది. ఈ విమానం కేవలం సరుకు రవాణాకే కాకుండా యుద్ధ క్షేత్రంలోనూ కీలక పాత్ర పోషించగలదు. కొత్త వేరియంట్లలో ఆరు ఇన్‌ఫ్రారెడ్ కెమెరాలతో కూడిన 'డిస్ట్రిబ్యూషన్ అపెర్చర్ సిస్టమ్' (డీఏఎస్) ఉంటుంది, ఇది పైలట్లకు రాత్రిపూట స్పష్టమైన దృశ్యాలను అందిస్తుంది. అలాగే క్షిపణి హెచ్చరిక వ్యవస్థ దీని అదనపు ఆకర్షణ. ఈ ఒప్పందం కుదిరితే హైదరాబాద్ నుంచి విదేశాలకు కూడా ఈ యుద్ధ విమానాలను ఎగుమతి చేసే అవకాశం ఉందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

# బోగస్ ఓట్లను తొలగించాలని అధికారులకు వినతి పత్రం

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్



**జమ్మికుంట,తెలంగాణ దిశ :** జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి,కి మరియు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, కు బోగస్ ఓట్లను తొలగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మహమ్మద్, మాట్లాడుతూజమ్మికుంట మున్సిపాలిటీలోని వార్డులలో మున్సిపాలిటీకి సంబంధం లేని వ్యక్తులను కొందరు నాయకులు పనికట్టుకుని మరి ఆయా వార్డులలో ఇంటి నెంబర్లు వేసి దొంగ ఓట్లను అక్రమంగా నమోదు చేస్తున్నారన్నారు. అలాంటి అక్రమ ఓట్లు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తక్షణమే సమగ్ర విచారణ జరిపి అక్రమంగా ఉన్న ఓట్లను వెంటనే తొలగించి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఈ దొంగ ఓట్ల (ఓటు చోరీ) విషయంలో అధికారులు చర్యలు తీసుకొని, దొంగ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాను శుద్ధి చేయాలని తెలిపారు. అదే విధంగా, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలంతా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, ప్రశాంత్, సన్నీ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, వార్డు సభ్యులు తాళ్లపెల్లి అంజి, అజ్జు, నాయకులు జావిద్, పాతకాల ప్రవీణ్, యేబుషి అజయ్, ఇటుకల గణేష్, సూర్యతేజ రెడ్డి, సాయి తేజ, భగవాన్, హసాన్ తదితరులు పాల్గొన్నారు..

# టిఆర్టిఎఫ్ మంథని మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**-మండల అధ్యక్షుడిగా నరసింహారాజు, ప్రధాన కార్యదర్శిగా దేవేందర్ ఎన్నిక**

**మంథని,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) మంథని నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం నేతలు ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షుడిగా మంథని ప్రభుత్వ పాఠశాల సాంఘిక శాస్త్ర అధ్యాపకుడు పొట్ట నరసింహారాజు ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా పి. దేవేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సంతోష్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు వారి హక్కుల సాధన పోరాటంలో తమ కార్యవర్గం ముందుంటుందని నరసింహారాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్




ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ పాసింజర్స్ వెహికల్స్.. టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్‌ను దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర రూ.5.59 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. నేటి నుంచి (జనవరి 13) బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ సెగ్మెంట్‌లో హ్యుందాయ్ ఎక్స్‌టర్, నిస్సాన్ మాగ్నైట్, రెనో కైగర్, మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ వంటి కార్లతో ఇది పోటీ పడనుంది.టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్.. పంచ్.ఈవీని పోలి ఉంటుంది. కొత్త పంచ్‌లో ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్‌ను రీడిజైన్ చేశారు. డీఆర్ఎల్స్‌ను కొత్తగా తీర్చిదిద్దారు. స్పోర్టియర్ బంపర్స్, సరికొత్త అల్లాయ్ డిజైన్, కొత్త ఎల్‌ఈడీ టెయిల్ ల్యాంప్ క్లస్టర్ ఆకట్టుకుంటాయి.
ఆటోమేటిక్ హెడ్‌ల్యాంప్స్, రెయిన్ సెన్సింగ్ వైపర్స్, రేర్ వాషర్ వైపర్స్‌ను ఇచ్చారు. కొత్తగా సైంటిఫిక్, కారామెల్, బెంగాల్ రూజ్, కూర్గ్ క్లౌడ్స్ వంటి కలర్ ఆప్షన్స్‌తో పంచ్ లభిస్తుంది.ఇంటీరియర్ పరంగానూ పలు మార్పులు చేశారు. నేటి నుంచి (జనవరి 13) బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ సెగ్మెంట్‌లో హ్యుందాయ్ ఎక్స్‌టర్, నిస్సాన్ మాగ్నైట్, రెనో కైగర్, మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ వంటి కార్లతో ఇది పోటీ పడనుంది.టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్.. పంచ్.ఈవీని పోలి ఉంటుంది. కొత్త పంచ్‌లో ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్‌ను రీడిజైన్ చేశారు.

# ఏళ్లుగా రిపేర్ లేని రోడ్డు!

పూణె: మన భారతదేశంలో కొన్ని ప్రయాణాలు చేసేటప్పుడు గతుకుల రోడ్లు.. డ్యామేజ్ అయినా రహదారులు కనిపిస్తూ ఉంటాయి. అయితే కొత్తగా వేసిన రోడ్డు సైతం కొన్ని రోజుల తర్వాత వెంటనే గుంతలు పడడం లేదా డ్యామేజ్ అవ్వడం జరుగుతుంది. కానీ పూణే లోని ఓ రోడ్డు 48 సంవత్సరాల కిందట వేయగా.. ఇప్పటి వరకు ఆ రోడ్డు చెక్కుచెదరకుండా ఉంది. అంతేకాకుండా 2.5 కిలోమీటర్ల వరకు ఒక్క గుంత కూడా కనిపించదు. అసలు విషయం ఏంటంటే ఈ రోడ్డు నిర్మించే ముందే కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఒక సవాలు విసిరారు. 10 సంవత్సరాల వరకు ఈరోడ్డుపై ఒక్క గుంతఉన్న కూడా తిరిగి రోడ్డు మొత్తం వేస్తామని అన్నారు.. కానీ48 సంవత్సరాల వరకు ఆ రోడ్డు నాణ్యతతో ఉంది. ఇంతకీ ఆరోడ్డు పూణేలో ఎక్కడ ఉంది? దీనిని నిర్మించింది ఎవరు? ఆ తర్వాత వీరికి జరిగిన నష్టం ఏంటిపూణేలోని జంగ్లీ మహారాజ్ రోడ్..దీనినే ప్రస్తుతం ఏఓరోడ్డు అని పిలుస్తున్నారు. శివాజీ నగర్ నుంచి దక్కన్ జింఖానా వరకు 2.5 కిలోమీటర్ల వరకు 6రోడ్డు కనిపిస్తుంది. దీనిని 1976 జనవరి లో ప్రారంభించారు. 1972లో మహారాష్ట్రలో కరువు, మరదల కార ణంగా పూణేలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసం అయ్యాయి. ఆ సమయంలో కొందరు రాజకీయ నాయకులుమాట్లాడుతూ ముంబైలోని రోడ్లు ఎన్నో వరదలు వచ్చినా కూడా తట్టుకొని ఎందుకు ఉంటు న్నాయి? అన్న ప్రశ్నలు లేవనెత్తారు.

దీంతో ముంబైకి చెందిన రెకాండో అనే సంస్థ హార్ట్ మిక్స్ హాట్ ఎతిలీ అనే టెక్నాలజీతో రోడ్లను నిర్మిస్తుందని కొందరు చెప్పారు. ఈ రికనీడో సంస్థను పార్శి సోదరులు నడిపేవారు. ఈ విషయం తెలుసుకున్న పూణేలోని కార్పొరేటర్ శ్రీకాంత్ శిలోరే పట్టుదలతో పార్శ్య బ్రదర్స్ కు శివాజీ నగర్ రోడ్డు కాంటాక్ట్ గా అప్పగించారు. అయితే వారు కాంటాక్ట్ లో పేర్కొన్న ప్రకారం.. 10 సంవత్సరాల వరకు రోడ్డు నాణ్యత దెబ్బతింటే తిరిగి పూర్తిగా నిర్మిస్తామని సవాల్ విసిరారు. వీరుఈరోడ్డు నిర్మించే సమయంలో నాణ్యతను ఉపయోగించిహాట్ ఎతిలీ టెక్నాలజీని ఉపయోగించారు. భవిష్యత్తులో కేబుల్స్,తుఫాను వంటి నీటి కాలువల కోసం రోడ్డు అంచున ప్రత్యేకంగా దక్టులను ఏర్పాటు చేశారు.ఈ విధంగా వారు వేసిన రోడ్డు 48 సంవత్సరాల వరకు నాణ్యతతో కూడుకొని ఉంది. ఇప్పటివరకు ఈరోడ్డుపై ఎక్కడ గుంత ఏర్పడలేదు. 2010లో స్వల్ప మరమ్మతులు మినహా రోడ్డుకు నిర్వహణ ఖర్చులు ఎక్కడ అవసరం పడలేదు. అయితే దురదృష్టం ఏంటంటే ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత రికండో కంపెనీకి మళ్లీ కొత్త ప్రాజెక్టు రాలేదు. పార్శ్య బ్రదర్స్ వయసు ఎక్కువగా కారణంగా వారు మరో ప్రాజెక్టు చేపట్టలేదు అన్న ప్రచారం ఉంది. ఇటీవల వేసిన చాలా రోడ్లు, బ్రిడ్జిలు ఏడాది తిరగకముందే నాణ్యతను దెబ్బతింటున్నాయి. అలాంటి వారికి ఈ ఏఓ రోడ్డు స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు.

# మరో కొత్త ఆర్వోబీ..!

**విజయవాడ,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వేగం పుంజుకుంది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలు జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వే ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మరో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం నుంచి ఆమోదం లభించింది. విజయవాడ వాంబేకాలనీ వాసుల చిరకాల కోరికను నెరవేరుస్తూ వాంబే కాలనీ– మధురానగర్ మధ్యన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వాంబే కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రాజెక్టులలో కదలిక వస్తోంది. ఈ క్రమంలోనే విజయవాడ ఈ కాలనీలో నివసించేపేదలు, కూలీల కల ఎట్టకేలకు నెరవేరనుంది. మధురానగర్ – వాంబేకాలనీ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో త్వరలోనే లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి సంబంధించి అడుగులు పడనున్నా యి.అజిత్ సింగ్ నగర్,వాంబేకాలనీలలో నివసించే కూలీలు, నిరుపేదలు పనుల కోసం విజయవాడ నగరంలోకి రావాలంటే అవస్థ లు పడాల్సి వస్తోంది. సుమారు 50 వేల మంది కూలీలు, కార్మికులు విజయవాడలోకి రావాలంటే వాంబేకాలనీ– దేవీనగర్ మధ్య ఉన్న రైల్వేట్రాక్‌నుదాటాల్సి వస్తోంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నిత్యం ఈ రైల్వేట్రాక్ దాటుతూ రాకపోకలు సాగిస్తున్నారు. విజయవాడ– విశాఖ రైల్వేలైన్ దాటి దేవీనగర్, మధురానగర్ మీదుగా నిత్యం ఎంతోమంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ట్రాక్ సుమారుగా పది అడుగుల ఎత్తు ఉండటంతో మహిళలు, చిన్నారులు చాలా ఇబ్బందు లు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పలుసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి.దీంతో ఈసమస్యను పరిష్కరించాలని, రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని చిన్ని ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఈ అంశం మీద రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేకూడా రాశారు. ఈ లేఖపై స్పందించిన రైల్వే మంత్రి.. వాంబే కాలనీ– మధురానగర్ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి లేఖ ద్వారా సమాచారం అందించారు.లిమిటెడ్ హైట్ సబ్ వే ( రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణానికి సంబంధించిన డిజైన్, డ్రాయింగ్ పనులు ప్రారంభించామని.. లేఖలో వివరించారుఈ నిర్మాణం పూర్తి అయితే అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ మీద భారం తగ్గుతుంది. అలాగే వేలాది మందికి ప్రయోజనం చేకూరనుంది. మరోవైపు చిరకాల స్వప్నమైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో వాంబే కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# బార్ల వైపు చూడని జనం..!


**గుంటూరు,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్ లో కొత్త బార్ల పాలసీకి స్పందన కొరవడింది. ఆశించిన రీతిలో దరఖాస్తులు అందకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికా రులు ఆందోళన చెందుతున్నారు. లైసెన్సు ఫీజు భారీగా తగ్గించినప్పటికీ దరఖాస్తుదారులు ముందుకు రాకపోవడానికి కారణాలపై ఎక్సైజ్ అధికారులు ఆరా తీస్తున్నారు. నిజానికి ఏపీలో బార్ల లైసెన్స్ ల కోసం ఎప్పుడూ ఎగబడతారు. బార్లకు సమయం కూడా ప్రభుత్వం పెంచడంతో గిరాకీ పెరిగే అవకాశముంది. అత్యధిక లాభాలను ఆర్జించే అవకాశాలున్నాయి. అయినా సరే ఎందుకో గాని ఈసారి బార్ల లైసెన్సుల కోసం దరఖాస్తులు అతి తక్కువ రావడంతో దీనిపై ఎక్సైజ్ అధికారులు కింది స్థాయి అధికారులతో మాట్లాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 840బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈరో జుతో దరఖాస్తు గడువు ముగియనుంది. అయితే ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులు కేవలం తొంభయి మాత్రమేనని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇంత తక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ వేయడం కూడా కష్టమేనని ఎక్సైజ్ శాఖ అధికా రులు భావిస్తున్నారు. మద్యం వ్యాపారులు ఎక్కువ మంది ఉత్సాహం చూపడానికి గల కారణాలను అన్వేషించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు. నిజంగా ఇది ఆశ్చర్యానికి గురి చేస్తుందంటున్నారు. దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ ఎమ్మెల్యేల వత్తిడి కూడా కొంత ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. అదే సమయంలో ఎనిమిది జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళనలో ఉన్నారు. అనంతపురం, కోనసీమ, అనకాపల్లి, తూర్పు గోదావరి, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గుంటూరు, ప్రకాశం,విజయవాడ వంటి ప్రాంతాల్లోనూ తక్కువ దరఖాస్తులు వచ్చాయంటున్నారు. అయితే బెల్ట్ షాపులు పెరిగిపోవడంతో పాటు వైన్ షాపులనే మినీ బార్లుగా మలచి వ్యాపారాలను నిర్వహిస్తుండటంతో తాము బార్లకు లైసెన్సు ఫీజు చెల్లించి అనుమతులు పొందినా గిరాకీ రావడం కష్టమేనని భావించి వెనక్కు తగ్గి ఉంటారని అనుమానిస్తున్నా




రు. మరొకవైపు వ్యాపారులు సిండికేట్ అయ్యారన్న సందేహాలు కూడా ఉన్నాయి.ఎక్సైజ్ శాఖ తీసుకువచ్చిన కొత్త విధానం తమకు అనుకూలంగా లేదనీ.. దానివల్ల తమకు గిట్టుబాటు కాదని వ్యాపారులు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ బార్‌కు కనీసం 4దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తామనే రూల్ పెట్టడం తో.. అదనపు ఏఆర్ఈటీ 15 శాతాన్ని తొలగించకపోవడం కూడా వ్యాపారులు లైసెన్స్‌లకు అప్లై చేసుకోకపోవడానికి ఒక కారణంగా భావిస్తున్నారు. మరోవైపు.. ఇప్పటికే ఏపీలో మద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసుకునేం దుకు ఇటీవలె ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అంతేకాకుండా రూ.99కిదొరికే క్వార్టర్ మద్యాన్ని బార్‌లలో అమ్మడానికి వీలులేదనే నిబంధన కూడా తీసుకువ చ్చింది.ఎన్టీఆర్ జిల్లాలో130 బార్‌లు ఉండగా.. కేవలం 10 బార్‌లకే దరఖాస్తులు వచ్చాయి. గుం టూరు జిల్లాలో 110కి గానూ బార్‌లకు మాత్రమే 4 లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. కర్నూలు జిల్లాలో 2బార్‌లకు 6 బార్లకు మాత్రమే 4 లేదా అంతకుమించి అ ప్లికేషన్లు వచ్చాయి.మొత్తం 3,332 మంది రూ.10వేలు ప్రాసెసి ంగ్‌ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ.. ఉదయం 8 గంటల నుంచి లాటరీ తీసే ప్రక్రియ మొదలు అవుతుందని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ వెల్లడించారు.

# ఏఐతో ఉద్యోగాల తొలగింపు..

## సీనియర్లను పక్కనపెట్టి జూనియర్లతో పని.. వైరల్ అవుతున్న రెడిట్ పోస్ట్!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వల్ల ఉద్యోగాలు పోతాయనే భయాలు నిజమవుతున్నాయి. ఖర్చులు తగ్గించుకునేందుకు, లాభాలు పెంచుకునేందుకు కంపెనీలు ఏఐని వేగంగా అందిపుచ్చుకుంటున్నాయి.ఈ క్రమంలో ఉద్యోగుల తొలగింపు పర్వం ఇప్పటికే మొదలైందని చాటిచెబుతున్న ఓ రెడిట్ పోస్ట్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'ఇండియన్ వర్క్‌ప్లేస్' అనే రెడిట్ గ్రూపులో "ఏఐరీప్లేస్‌మెంట్ ఈజ్ రియల్" (ఏఐతో తొలగింపు నిజం) అనే పేరుతో ఓయూజర్ పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. తన కంపెనీలో సీనియర్,మధ్యస్థాయి ఉద్యోగులను తొలగించి,వారి స్థానంలో కేవలంఅనుభవం లేని అసోసియేట్లు, ఇంటర్న్‌లను మాత్రమే ని యమించుకోవాలని తమ సీఈఓ భావిస్తున్నారని ఆ యూజర్ పేర్కొన్నారు. ఇందుకోసం ఏకంగా 15 నుంచి 20 ఏఐ టూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కంపెనీ అభివృద్ధి చేసిన ఏఐ టూల్‌ను వాడటం లేదనే కారణంతో, అవార్డులు గెలుచుకున్న ఓ టాప్ పెర్ఫార్మర్‌పై సీఈఓ దాదాపు రెండు గంటల పాటు ఒత్తిడి చేశారని ఆ పోస్టులో వెల్లడించారు. ఇప్పటికే కంపెనీలోని చాలా మందిటీమ్ లీడ్స్,ఆర్కిటెక్టులను తొలగించారని, ఇక అంతా ముగిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో, నెటిజన్లు భిన్నరకాలుగా స్పందిస్తున్నారు. ఏఐ మోజులో పడి కంపెనీలు ఉద్యోగులను తొలగించడం సరైన పద్ధతి కాదని, ఇది భవిష్యత్తులో తిప్పికొడుతుందని పలువురు హెచ్చరిస్తున్నారు. "ఏఐ రాసిన కోడ్‌ను అర్థం చేసుకోవడానికి, దాన్ని సరిచేయడానికి మళ్లీ నిపుణులైన టెకీలు అవసరమవుతారు" అని ఒకరు కామెంట్ చేయ గా, "కొన్నేళ్ల తర్వాత జూనియర్లు, ఏఐ కలిసి సృష్టించిన అయోమయాన్నిసరిచేయడానికి మళ్లీ సీనియర్లనే నియమించుకోవాల్సి వస్తుం ది" అని మరొకరు అభిప్రాయపడ్డారు. మంచి డ్రైవర్ లేకపోతే రేసు కారుతో పరుగుపందెం గెలవలేమని, అలాగే నిపుణుడైన డెవలపర్ లేకుండా ఏఐతో గొప్ప ఉత్పత్తులను సృష్టించడం అసాధ్యమని ఇంకొందరు పేర్కొన్నారు.కాగా, గత వారం అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ కూడా ప్రస్తుత ఏఐ క్రేజ్‌ను ఒక 'పారిశ్రామిక బబుల్' (పారిశ్రామిక బుడగ)గా అభివర్ణించడం గమనార్హం.

# అందరూ మిత్రులే...

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఏ రాష్ట్రంలోనైనా ప్రాంతీయ పార్టీలు ప్రత్యర్థులుగా ఉంటూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని ఒకరు మద్దతిస్తే, మరొకరు వ్యతిరే కిస్తారు. కానీ ఏపీ రాజకీయాల తీరు వేరు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఇక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, 2014 ఎన్నికల్లో టీడీపీనేరుగా బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ంది. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ కూడా కేంద్రంలో ఉన్నబీజేపీకి అనేక సందర్భాల్లో మద్దతుగా నిలిచింది. ఇక నాడు ప్రారం భమయిన దోస్తీనేటి వరకూ కొనసాగుతూనే ఉంది. 2014లో కేంద్రం లో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన టీడీపీ, బీజేపీలు తర్వాత విభేదాలతో విడిపోయాయి. ఎన్డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చేసింది. 2019ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో నాడు బీజేపీని వ్యతిరేకించిన చంద్రబాబు దాదాపు ఐదేళ్లు ఢిల్లీకి వెళ్లలేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ పట్ల టీడీపీ సాఫ్ట్ కార్నర్ గావ్యవరిస్తూ వచ్చింది. అంతేకాదు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి నాడు అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతిస్తూ వస్తుంది. 2018 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న టీడీపీ చివరకు 2019 లో ఫలితాల తర్వాత మాత్రం తిరిగి బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నం చేసింది.

# బొండాకు ఫ్రస్టేషన్ ఎందుకు

**విజయవాడ,తెలంగాణ దిశ :** టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జనసేన అంటే పడటం లేదా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని అనేక కోణాల్లో విశ్లేషణలు వెలువడుతున్నాయి. బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఆయన ఈసారి మంత్రి పదవిని ఆశించారు. కానీ జనసేనతో పాటు టీడీపీలో ఉన్న కాపు సామాజికవర్గం నేతలకు ఎక్కువ మంత్రి పదవులు ఇవ్వాల్సి రావడంతో బొండా ఉమామహేశ్వరరావుకు తాను ఆశించినట్లు మంత్రి పదవి దక్కలేదు. భవిష్యత్ లోనూ దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం కనిపించడం లేదు సామాజికవర్గం.. జిల్లా కోటాలో... ఎందుకంటే బొండా ఉమామహేశ్వరరావు కాపు సామాజికవర్గం కావడంతో పాటు కృష్ణా జిల్లా కావడంతో జిల్లా కోటాలో, సామాజికవర్గం కోటాలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు భవిష్యత్ లో లేవన్నది అంచనా. ఎందుకంటే పొంగూరు నారాయణకు ఖచ్చితంగా కేబినెట్ లో కీలకంగా ఉంటారు. అదే సమయంలో కృష్ణా జిల్లా నుంచి ఇతర సామాజికవర్గానికి చెందిన నేతలకు మాత్రమే మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జనసేన వల్లనే తనకు మంత్రి పదవి దక్కలేదన్న అక్కసు ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది. టీడీపీలో ఒక సంప్రదాయం ఉంది. ఏ సామాజికవర్గం వారిని ఆ సామాజికవర్గం వారి చేతనే విమర్శలు చేయిస్తారు. అలాడే టీడీపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారా లేక ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయమా అన్నది తేలాల్సి ఉంది. కాలుష్య నియంత్రణ మండలి విభాగానని కూడా చూస్తున్న పవన్ కల్యాణ్ ను నేరుగా విమర్శించకపోయినా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిత్వ శాఖపై విమర్శలు చేయడంతో జనసైనికులు మండిపడుతున్నారు. గతంలో అంటే 2019 లో కాపు సామాజికవర్గం టీడీపీ నేతగా బొండా ఉమామహేశ్వరరావు పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలను ఈ సందర్భంగా జనసైనికులు గుర్తు చేస్తున్నారు. అయితే దీనిపై పవన్ కల్యాణ్ కూడా ఒకింత సీరియస్ గానే ఉన్నట్లు కనపడుతుంది. ఈ విషయంలో ఆయన పర్యావరణ శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను ఇప్పటికే తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దీనిపై ఒక రిపోర్టు ఇవ్వడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు కనపడుతున్నారని అంటున్నారు.

బొండా ఉమామహేశ్వరరావు తన నియోజకవర్గం పరిధిలో ఒక కంపెనీపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేయడమే కాకుండా, న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారని చెబుతున్నారు. కాలుష్యం వెదజల్లుతున్న ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలిని బొండా ఉమామహేశ్వరరావు కోరారంటున్నారు. వెంటనే అధికారులు ఆ కంపెనీకి నోటీసులు ఇవ్వడమే కాకుండా చర్యలకు కూడా సిద్ధమవుతున్న సమయంలో తిరిగి ఫిర్యాదు చేసిన బొండా ఉమామహేశ్వరరావు చర్యలు తీసుకోవద్దని కోరినట్లు పవన్ కల్యాణ్ కు ఇచ్చిన నివేదికలో అధికారులు తెలిపినట్లు సమాచారం. అంటే ఇక్కడ ఏదో జరిగిందని పవన్ కల్యాణ్ కూడా అనుమానిస్తూ దీనిపై చంద్రబాబు వద్ద పంచాయతీ పెట్టాలని నిర్ణయించుకున్నారని సమాచారం. అయితే టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తాను లేవనెత్తిన ప్రశ్నలకు వెంటనే రియాక్ట్ అయ్యారని, వేగంగా స్పందించారని ట్వీట్ చేయడం చూస్తుంటే .. నాయకత్వం తలంటినట్లే కనిపిస్తుంది.

# మార్కెట్‌కు హెచ్-1బీ సెగ!

ఈవారం దేశీయ స్టాక్ మార్కెట్లను హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నిర్ణయం గట్టిగానే ప్రభావితం చేయవచ్చనిపిస్తున్నది. ముఖ్యంగా భారతీయ ఐటీ రంగ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవచ్చని మెజారిటీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో లాభాల స్వీకరణకు ఆస్కారం ఉందనే చెప్పవచ్చు. నిజానికి సూచీల అప్‌ట్రెండ్‌కు గతవారం చివరి రోజునే బ్రేకులుపడ్డాయి. మదుపరులు అమ్మకాలకే పెద్దపీట వేశారు. అయినప్పటికీ అంతకు ముందు వారం ముగింపుతో చూస్తే గత వారంలోనూ సూచీలు పుంజుకున్నాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.53 పాయింట్లు పెరిగి 82,626.23 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 213.05 పాయింట్లు కోలుకుని 25,327.05 దగ్గర నిలిచింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసాల నిర్ణయంతో ఈ వారం మార్కెట్లపై సెల్లింగ్ ప్రెషర్ ఉండవచ్చన్న అంచనాలైతే వినిపిస్తున్నాయి. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు

## ఐటీ, స్థిరాస్తి రంగాల్లో అమ్మకాల ఒత్తిడి!




ధరలు, అంతర్జా తీయ పరిణామాలు ముఖ్యమే.

కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,600–25,800 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కష్టాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు సుప్రీం కోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం పసాద్‌కుమార్ వేగంగా ప్రక్రియ చేపడుతున్నారు. తాజా చర్యలు అనూహ్యమైన మలుపును తీసుకొచ్చాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలపై డిఫెక్షన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ జారీ చేసిన అదనపు నోటీసులు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చలకు దారితీశాయి.2024లో బీఆర్ఎస్‌లోని పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో ఫిరాయింపు వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి (బంస్వాడ), కల్యాయాదయ్య (చేవెల్ల), ఎం. సంజయ్ కుమార్ (జగిత్యాల), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గుడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికేపుడి గాంధీ (సేరిలింగంపల్లి), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), తెల్లం వెంకట రావు (భద్రాచలం) బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచినా పార్టీ మారారు. బీఆర్ఎస్ నేతలు ఈ మార్పును ఫిరాయింపుగా భావించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఎటూ తేల్చకపోవడంతో గులాబీ నేతలు హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు జూలై 31, 2025 నాటి తీర్పులో స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడంతో ప్రక్రియ వేగపడింది. ఫిబ్రవరి 2025లో మొదటి నోటీసులు జారీ అయినప్పటికీ, ఎమ్మెల్యేలు తమకు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని సమాధానాలు ఇచ్చారు. ఈ సమాధానాలు బీఆర్ఎస్ నేతలకు పంపబడిన తర్వాత, ఆ పార్టీ తరఫున జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ వంటి నేతలు రీజాయిండర్లు సమర్పించారు.ఆగస్టు 2025 చివరిలో స్పీకర్ అదనపు నోటీసులు జారీ చేసి, మరిన్ని ఆధారాలు సమర్పించమని ఆరుగురు ఎమ్మెల్యేలు సంజయ్, పోచారం, కలె యాదయ్య, తెల్లం వెంకట రావు, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డిని ఆదేశించారు. ఈ నోటీసులు డిఫెక్షన్ చట్టం (10వ షెడ్యూల్) ప్రకారం విచారణను లోతుగా చేయడానికి ఉద్దేశించబడ్డాయి. స్పీకర్ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవేత్తల సలహాలతో ఈ చర్య తీసుకున్నారు, ఎందుకంటే మొదటి సమాధానాలు బీఆర్ఎస్ ఫిర్యాదులకు సంతృప్తి చెయ్యలేదు. ఈ అనూహ్య చర్య రెండు కారణాల వల్ల ఆసక్తికరంగా మారింది. ఒకటి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఫొటోలు, విజ్ఞప్తులు వంటి ఆధారాలు.

# పెళ్లి చేసుకోమని ఒత్తిడి.. ప్రముఖ టీవీ నటి నందిని ఆత్మహత్య



కన్నడ, తమిళ బుల్లితెర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. 'జీవ హూవాగిదే', 'సంఘర్ష', 'గౌరి' వంటి పాపులర్ సీరియల్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి నందిని సి.ఎం. బలవన్మరణానికి పాల్పడ్డారు. బెంగళూరులోని తన నివాసంలో సోమవారం ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనతో ఆమె అభిమానులు, సహ నటులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నందిని నివాసంలో ఓ సూసైడ్ నోట్ లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, పెళ్లి విషయంలో కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న తీవ్ర ఒత్తిడి, వ్యక్తిగత కారణాలతో నందిని మానసిక ఒత్తిడికి, డిప్రెషన్‌కు గురైనట్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే విచారణ పూర్తయ్యే వరకు ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై స్పష్టత రావడం లేదని పోలీసులు వెల్లడించారు. కుటుంబ సభ్యులు, సన్నిహితుల నుంచి వాంగ్మూలాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. నందిని తక్కువ కాలంలోనే తన నటనతో మంచి అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు. ముఖ్యంగా తమిళ సీరియల్ 'గౌరి'లో ఆమె పోషించిన పాత్రలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదే సీరియల్‌లో ఇటీవల ఆమె పాత్ర ఆత్మహత్యాయత్నం చేసే సన్నివేశం ప్రసారమవడం గమనార్హం. అయితే ఆ సీరియల్ కథకు, నందిని మరణానికి ఎలాంటి సంబంధం లేదని పోలీసులు స్పష్టం చేశారు. నందిని అకాల మరణ వార్త తెలియగానే సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ%- టీవీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. గ్లామర్ రంగంలో ఉన్న ఒత్తిళ్లు, కళాకారులు ఎదుర్కొంటున్న మానసిక సమస్యలపై మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆమెకు తుది నివాళులు అర్పించేందుకు పలువురు సహ నటులు బెంగళూరుకు చేరుకున్నారు.

# జింక్‌తో జలుబుకు చెక్



జలుబు, ఫ్లూ లాంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు తలెత్తుతూ ఉంటాయి. వాటిని నిరోధించడానికి రోగనిరోధక శక్తి బోలెడంత అవసరమవుతుంది. సాధారణంగా మనం ఇమ్యూనిటీ అనగానే విటమిన్ సి వైపు మొగ్గు చూపుతాం. కానీ, మన రోగనిరోధక వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన మరొక పోషకం జింక్. శ్వాసకోశ సమస్య నియంత్రణతోపాటు రోగనిరోధక వ్యవస్థకు ఇదొక గేట్‌కీపర్‌లా పనిచేస్తుంది. ఎదుర్కొనే శక్తి: శరీరంలోని టీ-కణాలు, నేచురల్ కిల్లర్ సెల్స్ యాక్టివేట్ కావడానికి జింక్ చాలా అవసరం. ఇవి వైరస్ సోకిన కణాలను గుర్తించి, వాటిని నాశనం చేస్తాయి. ముఖ్యంగా చలికాలంలో విజృంభించే ఫ్లూ వైరస్‌లపై ఇవి సమర్థంగా పోరాడుతాయి. తీవ్రతను తగ్గిస్తుంది: జర్నల్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ సిద్ధ మెడిసిన్ ప్రకారం జలుబు లక్షణాలు కనిపించిన వెంటనే జింక్ రిచ్ ఫుడ్ తీసుకోవడం వల్ల వ్యాధి తీవ్రత తగ్గుతుంది. ఇది వైరస్ వేగాన్ని అడ్డుకుంటుంది. తద్వారా మనం త్వరగా కోలుకుంటాం. రక్షణ కవచాలకు అండగా: మన ముక్కు, గొంతు భాగాల్లో ఉండే శ్లేష్మ పొరలు ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా, మొదటి రక్షణ కవచాలుగా పనిచేస్తాయి. ఈ పొరలను బలోపేతం చేయడంలో జింక్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీనివల్ల వైరస్‌లు మన శరీరంలోకి ప్రవేశించకుండా ఉంటాయి. వాపు నియంత్రణ: ఇన్ఫెక్షన్ సోకినప్పుడు శరీరంలో వాపు రావడం సహజం. అయితే అది దీర్ఘకాలం ఉంటే ఇమ్యూనిటీ దెబ్బతింటుంది. జింక్ శరీరంలోని సైటోకిన్‌లను నియంత్రించి, వాపును తగ్గించడంలో తోడ్పడుతుంది. కణాల పునరుద్ధరణ: వైరస్ దాడి చేసినప్పుడు కొన్ని కణాలు దెబ్బతింటాయి. వాటిని రిపేరు చేయడానికి కొత్త రోగనిరోధక కణాల ఉత్పత్తికి జింక్ ఎంతో అవసరం. ఇది గాయాలను వేగంగా నయం చేస్తుంది. వీటిని తీసుకోండి: తరచూ వైరస్‌ల బారిన పడుతున్నారంటే.. వారు జింక్ లోపంతో బాధపడుతున్నట్టు అంచనా వేయవచ్చు. ఇలాంటి వాళ్లు తాము రోజూ తినే ఆహారంలో గుమ్మడి గింజలు, నట్స్, పప్పు ధాన్యాలు, తృణధాన్యాలు, సీఫుడ్ లాంటి పదార్థాలను భాగం చేసుకుంటే మంచిది. తద్వారా రోగనిరోధక శక్తి మెరుగుపడి.. శీతాకాలం రుగ్మతలకు చెక్ పెట్టినట్టు అవుతుంది.

# చిలగడదుంప.. లేదిక చింత!



ఒకప్పుడు డయాబెటిక్ బాధితులు దూరం పెట్టిన చిలగడదుంపలు ఇప్పుడు తిరిగి వారి ఆహార ప్రణాళికలో చేరుతున్నాయి. వీటిలోని ట్లైగ్లెసెమిక్ ఇండెక్స్ (జీఐ), పీచు పదార్థం విలువలను వివరిస్తూ వాటిని వండే పద్ధతుల గురించి నిపుణులు ఆసక్తికరమైన విషయాలు వెల్లడిస్తున్నారు. కేవలం పేరులో తీపి ఉండటం వల్లే మధుమేహ బాధితులు వీటిని చాలాకాలంగా పకన పెట్టారు. కానీ, చిలగడదుంపలోని పిండి పదార్థం రక్తంలో కలిసే విధానం.. మనం అనుకున్నదానికంటే చాలా సురక్షితంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

జీఐ ఆధారంగా: 0 నుంచి 100 వరకు ఉండే ట్లైగ్లెసెమిక్ ఇండెక్స్ సేల్‌పై చిలగడదుంపల స్థానం తకువగా ఉంది. పొట్టుతో సహా వండిన చిలగడదుంపల జీఐ విలువ 44 నుంచి 61 మధ్యలో ఉండటం వల్ల మధుమేహ బాధితులు వీటిని హాయిగా తినొచ్చు.

పద్ధతిగా వండాలి: చిలగడదుంపను మీరు ఎలా వండుతున్నారనే దానిపైనే అది మీ చకెర స్థాయిలను ఎంత పెంచుతుందనేది ఆధారపడి ఉంటుంది. వేయించడం, ఉడకబెట్టడం, గుజ్జు చేయడం వల్ల దాని గుణం మారుతుంది. వండే శైలిని బట్టే రక్తంలోకి చేరే గ్లూకోజ్ వేగం మారుతుంది.

ఆప్తుడిలా: ప్రతి చిలగడదుంపలో దాదాపు 4 గ్రాముల పీచు పదార్థం ఉంటుంది. ఇది జీర్ణక్రియకు ఒక భద్రతా వలయంలా పనిచేస్తూ రక్తంలో చకెర స్థాయిలు అమాంతం పెరగకుండా కాపాడుతుంది. ఇన్సులిన్ నిర్వహణలో ఆప్తుడిలా పనిచేస్తుంది. మేలు చేసే రంగు: ఇందులోని నారింజ రంగు బీటా-కెరోటిన్, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం లాంటి పోషకాలు చిలగడదుంపలో పుష్కలంగా ఉన్నాయని సూచిస్తుంది. ఇందులో ఉండే విటమిన్-ఎ మధుమేహ బాధితులలో వచ్చే కంటి సమస్యలను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది.

వాటికంటే మేలైనవి: సాధారణ ఆలుగడ్డల జీఐ విలువ 85 లేదా అంతకంటే ఎకువే. ఇవి రక్తంలో చకెర స్థాయిలను వేగంగా పెంచుతాయి. చిలగడదుంపలు ఇందుకు పూర్తిగా భిన్నం. ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి.

అందుకే పిండి పదార్థాలు ఉన్న ఆహారాలలో ఇవి మేలైనవిగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అతిగా తినొద్దు: ఎంత రుచికరమైన ఆహారమైనా అతిగా తింటే నష్టమే! చిలగడదుంప కూడా ఈ కోవకు చెందిందే. సుమారు 150 గ్రాముల చిలగడదుంపను సమతుల్య ఆహారంలో భాగం చేసుకుంటే సరిపోతుంది. అంతకంటే ఎకువ తీసుకుంటే చకెర స్థాయిలు పెరుగుతాయి. నేరుగా కాకుండా పప్పులు, మాంసం, ఇతర తకువ జీఐ ఉన్న కూరగాయలతో చిలగడదుంపను కలిపి తీసుకోవడం మేలు.




# అది అనుకోని అదృష్టం



అటు బాలీవుడ్‌కీ, ఇటు టాలీవుడ్‌కి సమ ప్రాధాన్యతనిస్తూ లౌక్యంతో ముందుకెళ్తున్నది కథానాయిక మృణాల్ ఠాకూర్. తెలుగులో 'సీతారామం'లో సీతగా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మృణాల్, నాని 'హాయ్ నాన్న'తో తెలుగులో ద్వితీయ విఘ్నాన్ని సైతం అధిగమించింది. మూడో సినిమా 'ఫ్యామిలీ స్టార్' కాస్త డిజప్పాయింట్ చేసినా.. త్వరలో 'డెకాయిట్'తో మరోసారి తెలుగులో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నది మృణాల్ ఠాకూర్. రీసెంట్‌గా సౌత్‌లో తన సినీ ప్రయాణం గురించి మృణాల్ మాట్లాడుతూ 'అసలు దక్షిణాది సినిమాల్లో నటించడం అనేది నా ప్రణాళికలో లేదు. నేను సౌత్ సినిమాలు నటిస్తానని అస్సలు అనుకోలేదు కూడా. ఓ విధంగా అది నాకు అనుకోకుండా దొరికిన అదృష్టం. 'సీతారామం' తర్వాత నా విషయంలో బాలీవుడ్ దర్శక, నిర్మాతల దృక్కోణం కూడా మారింది. అందుకే తెలుగు సినిమాకు ఎప్పుడూ రుణపడి ఉంటా' అని తెలిపింది మృణాల్ ఠాకూర్. ఇంకా చెబుతూ 'వచ్చే ఏడాది 'డెకాయిట్'తో మరోసారి టాలీవుడ్ తెరపై కనిపించబోతున్నా. ఆడియన్స్‌కి స్వీట్ షాక్ ఇచ్చే సినిమా ఇది. ఓ కొత్త కథను తెరపై చూస్తారు. నా క్యారెక్టర్ మీ ఊహలకు మించి ఉంటుంది' అని పేర్కొన్నది మృణాల్ ఠాకూర్.

# ఆ రోజే పెళ్లికి ముహూర్తం?



అగ్ర తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఎంగేజ్‌మెంట్ విషయంలో వారిద్దరూ గోప్యతను పాటిస్తున్నారు. ఎక్కడా దాని గురించి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు. సరైన సమయంలో అన్ని వివరాలను వెల్లడిస్తారని వారి సన్నిహితులు అంటున్నారు. గత నెలలో జరిగిన 'ది గర్ల్‌ఫ్రెండ్' సక్సెస్‌మీట్‌లో ఈ జంట తళుక్కున మెరిశారు. అదే వేదికపై విజయ్‌ని పొగడ్తల్లో ముంచెత్తింది రష్మిక. దాంతో ఈ జంట పెళ్లి ఖాయమనే నిర్ణయానికొచ్చారు అభిమానులు. తాజా సమాచారం ప్రకారం ఫిబ్రవరి 26న విజయ్-రష్మిక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో పెళ్లిపీటలెక్కబోతున్నారని సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. కొద్దిమంది కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా పెళ్లికి ఏర్పాట్లు చేయబోతున్నారని, అనంతరం హైదరాబాద్‌లో రిసెప్షన్ ఉంటుందని చెబుతున్నారు. అయితే ఈ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే విజయ్-రష్మికలో ఎవరో ఒకరు స్పందించాల్సిందేనని, అప్పటివరకు వారి పెళ్లి తేదీపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంటుందన్నది అభిమానుల మాట.

# మెట్లు ఎక్కితే.. షుగర్ దిగుతుంది!



రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో.. నడక కీలకపాత్ర పోషిస్తుంది. భోజనం తర్వాత 15-20 నిమిషాలు నడిస్తే.. షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అయితే, నడక కోసం 15-20 నిమిషాలు కూడా కేటాయించలేని వారికి సరికొత్త పరిష్కారం చూపుతున్నారు నిపుణులు. ఒక్క నిమిషం మెట్లు ఎక్కితే.. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించవచ్చని చెబుతున్నారు. 2024లో జరిగిన ఒక అధ్యయనంలో.. కొందరితో ఒక నిమిషం, మూడు, పది నిమిషాలపాటు మెట్లు ఎక్కడం, దిగడం లాంటి స్వల్పకాలిక ఎక్సర్‌సైజ్‌లు చేయించారు. ఇందులో భాగంగా, మిశ్రమ భోజనం తిన్న తర్వాత వారితో వ్యాయామం చేయాలని చెప్పారు. ఆ తర్వాత వారి రక్తంలో చక్కెర స్థాయిలను పరిశీలించారు. కేవలం 60 సెకన్లపాటు మెట్లు ఎక్కడం వల్ల.. భోజనం తర్వాత రక్తంలో చక్కెర 14 ఎంజీ/డీఎల్ తగ్గినట్లు గుర్తించారు. అదే మూడు నిమిషాలపాటు మెట్లు ఎక్కితే.. చక్కెర స్థాయిలు 18 ఎంజీ/డీఎల్ వద్ద ఉన్నట్లు కనుగొన్నారు. వారిలో ఇన్సులిన్ స్థాయిలు కూడా తగ్గినట్లు వెల్లడించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనంలో మెట్లు ఎక్కడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. మెట్లు ఎక్కినప్పుడు కాళ్ల కండరాలు గట్టిగా సంకోచిస్తాయి. అప్పుడు రక్తం నుంచి అధిక మొత్తంలో గ్లూకోజ్ బయటికి వస్తుంది. భోజనం తర్వాత పెరిగే చక్కెర స్థాయిలు రక్త నాళాలను దెబ్బతీస్తాయి. దాంతో, కాలక్రమేణా అవి వాపునకు గురవుతాయి. దీర్ఘకాలంలో అలసటతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలకూ దారితీస్తాయి. అదే.. భోజనం తర్వాత మెట్లు ఎక్కడంలాంటి వ్యాయామం చేస్తే.. ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది. భోజనం ముగించిన వెంటనే.. మొదటి 10 నిమిషాల్లోపు వ్యాయామం ప్రారంభించాలి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215